www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

శనివారం 23-05- 2026
సంపుటి: 2 సంచిక: 33
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 10
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



2వ పేజీలో...

## హోండురస్‌లో.. నరమేధం

**పోలీసులు సహా 25 మంది మృతి**

- మృతుల్లో ఆరుగురు పోలీసులు, 19 మంది వ్యవసాయ కార్మికులు
- గ్యాంగ్ నిరోధక ఆపరేషన్‌పై వెళ్తున్న పోలీసుల బృందంపై దాడి
- భూవివాదాలున్న ప్రాంతంలో కార్మికులపై దుండగుల కాల్పులు



2వ పేజీలో...

## వివాదంగా త్రిభాషా విధానం

**మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్**
**సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు**

న్యూఢిల్లీ, మే22 : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరఫున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది



## పెరుగుతున్న ఎండల తీవ్రత

2వ పేజీలో...

**వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి**

వరంగల్,మే22 : తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరిం త తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉ మ్మడి వరం గల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదె బ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగి స్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూ బ్(45),మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ (59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు.



2వ పేజీలో...

## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు
- విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్: మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది.

బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.



2వ పేజీలో...

## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

**భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు**
**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

హైదరాబాద్,మే22 : కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగో ళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు.



2వ పేజీలో...

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

**బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం**
**మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక**

హైదరాబాద్,మే22 : బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు.



2వ పేజీలో...

## భారత్ ఎన్నటికీ తలవంచదు

**కేంద్ర హోం మంత్రి అమిత్‌షా**

న్యూఢిల్లీ: సరిహద్దు చొరబాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ఇందుకోసం జీరో టాలరెన్స్ పాలసీని అనుసరించనున్నామనీ, దేశ సరిహద్దులను మూసివేసేందుకు ఏడాదిలోగా సమగ్ర 'స్మార్ట్ బోర్డర్' పాలసీని తీసుకురానున్నామని చెప్పారు. అక్రమ వలసదారులను వెనక్కి తిప్పిపంపుతామని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బంది సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ, అక్రమ వలసలను కృత్రిమంగా దేశ జనాభాలో మార్పు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. దేశ డెమోగ్రాఫిక్స్‌ను సురక్షితంగా ఉంచేందుకు అక్రమ వలసదారులను ప్రభుత్వం గుర్తించి ప్రతి ఒక్కరిని వెనక్కి పంపిస్తుందని స్పష్టం చేశారు. ఇందుకోసం దేశంలోని 6,000 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి అభేద్యమైన భద్రతా గ్రిడ్‌ను అమలు చేస్తుందని చెప్పారు. స్మార్ట్ బోర్డర్ కాన్సెప్ట్ కింద రాడార్లు, అడ్వాన్స్‌డ్ కెమెరాలతో బీఎస్ఎఫ్‌ను అధునాతన టెక్నాలజీతో సన్నద్ధం చేస్తామని వివరించారు.




2వ పేజీలో...

## మక్కరైతుల బొక్కబోర్లా

**కొనుగోళ్లు లేక నానా తంటాలు**

నిజామాబాద్, మే22 : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వా నంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్య ంలో జరగాల్సిన కొనుగోళు ముందు కు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల పక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డు ల్లో నెలల తరబడి పంట ఉత్పత్తుల తో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్దతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్కరైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది.




2వ పేజీలో...

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

**వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి**
**సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు**
**బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన**

హైదరాబాద్, మే22 : తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురు కైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్ర దాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం.

# హోండురస్‌లో నరమేధం..



హోండురస్: మధ్య అమెరికా దేశం హోండురస్‌లో హింస పెచ్చరిల్లింది. గురువారం వేర్వేరు ప్రాంతాల్లో దుండగులు జరిపిన రెండు వేర్వేరు దాడుల్లో ఆరుగురు పోలీసులు సహా కనీసం 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో దేశవ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడులు గ్యాంగ్‌ల కార్యకలాపాలు, భూవివాదాలతో ముడిపడి ఉన్నట్టు తెలుస్తోంది. కార్మికులపై కాల్పులు.. పోలీసులే లక్ష్యంగా దాడి: పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయ ప్రతినిధి యూరీ మోరా ప్రకారం.. మొదటి ఘటన దేశ ఉత్తర ప్రాంతంలోని ట్రుజిల్లో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలో జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న కార్మికులపై సాయుధులైన దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో 19 మంది అక్కడికక్కడే మరణించారు. అయితే, మృతుల బంధువులు తమ వారి మృతదేహాలను సంఘటనా స్థలం నుంచి తీసుకువెళ్లడంతో మృతుల సంఖ్యను కచ్చితంగా నిర్ధారించడం కష్టంగా మారిందని జాతీయ పోలీసు ప్రతినిధి ఎడ్గార్డో బరహోనా చెప్పినట్టు అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) పేర్కొంది. ఘటనపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక బృందాలను పంపించారు. ఇక రెండో దాడి.. గ్వాటెమాలా సరిహద్దుకు సమీపంలోని కోర్టెస్ డిపార్ట్‌మెంట్‌లోని ఓమోవా మున్సిపాలిటీలో జరిగింది. రాజధాని టెగుసిగల్పా నుంచి గ్యాంగ్‌లకు వ్యతిరేకంగా ఒక మిషన్‌పై వెళు

మొదటిపేజీ తరువాయి...

...న్న పోలీసుల వాహనంపై దుండగులు మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక సీనియర్ అధికారి సహా ఆరుగురు పోలీసులు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. భూవివాదాలు, పర్యావరణ కార్యకర్తలకు ప్రమాదకరం: ట్రుజిల్లో ప్రాంతం సహజ వనరులతో సమృద్ధిగా ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా తీవ్రమైన భూవివాదాలతో అట్టుడుకుతోంది. ఈ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, భూహక్కుల కోసం పనిచేసే కార్యకర్తలపై బెదిరింపులు, దాడులు సర్వసాధారణంగా మారాయి. 2024లో పర్యావరణ నాయకుడు జువాన్ లోపెజ్‌ను హత్య చేసిన ఘటన ఇక్కడ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులకు అద్దం పడుతోంది. గ్లోబల్ విట్‌నెస్ అనే ఎన్జీవో ప్రకారం 2024లో ఐదుగురు, అంతకుముందు ఏడాది 18 మంది పర్యావరణవేత్తలు హోండురస్‌లో హత్యకు గురయ్యారు. ప్రభుత్వ స్పందన: ఈ రెండు దాడులపై హోండురస్ ప్రభుత్వం తీవ్రంగాస్పందించింది. నేషనల్ పోలీస్, సాయుధ బలగాలను వెంటనే ఆయా ప్రాంతాలకు తరలించినట్లు భద్రతా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఫోరెన్సిక్ నిపుణులు, ప్రాసిక్యూటర్లతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేయనున్నట్లు ప్రకటించింది. హోండురస్ చాలాకాలంగాగ్యాంగ్‌లు, మాదకద్రవ్యాలఅక్రమ రవాణా తో ముడిపడినఅధిక నేరాల రేటుతో పోరాడుతోంది. అయితే, ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం 2011లో గరిష్ఠ స్థాయికి చేరిన హత్యల రేటు గత కొన్నేళ్లుగా గణనీయంగా తగ్గుముఖం పట్టింది. నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న సైనిక విధానాలపై అంతర్జాతీ య మానవ హక్కుల సంస్థలు విమర్శలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మూడేళ్లపాటు రాజ్యాంగ హక్కులను నిలిపివేస్తూ విధించిన 'స్టేట్ ఆఫ్ ఎక్సెప్షన్' జనవరి 2026లో ముగిసింది.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న 8 మందిపై కేసు నమోదు




**జననినాదం,ఇచ్చోడ మే 22:** గురువారం చిన్న గోధుమల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమ గ్రామానికి చెందిన పెందూర్ కృష్ణ ఎడ్లను గుండాల గ్రామానికి చెందిన షేక్ జలాల్ దొంగలించి, సాలేవాడ గ్రామానికి చెందిన రాబిన్ సింగ్ బొలెరో వాహనంలో తరలిస్తున్నాడని అనుమానించి, షేక్ జలాల్ మరియు రాబిన్ సింగ్‌లను పట్టుకొని చిన్న గోధుమల గ్రామానికి తీసుకువచ్చి తాళ్లతో కట్టివేసి కట్టెలతో కొట్టడం జరిగింది. అలాగే ఎడ్ల దొంగతనం చేశారని పంచాయితీ పెట్టి లక్ష రూపాయలు జరిమానా కట్టాలని, లేనిపక్షంలో చంపేస్తామని బెదిరించి, షేక్ జలాల్ వద్ద నుండి బలవంతంగా రూ.5,000 నగదు తీసుకోవడంతో పాటు రాబిన్ సింగ్ వద్ద నుండి బొలెరో వాహనాన్ని లాక్కున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై షేక్ జలాల్ కుమారుడు

**ముగ్గురు నిందితులు రిమాండ్**

**బొలెరో వాహనం, 3 సెల్ ఫోన్లు, రూ.2,000 నగదు స్వాధీనం**

**ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్**

షేక్ అమీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో 8 మంది నిందితుల పేర్లు.సిదాం, ఈశ్వర్, పెందూర్ కృష్ణ కోట్నాక్ సూర్యభాన్ , సిదాం బాలాజీ, సిదాం రాంపాల్ ,కిషన్ పటేల్, పెందూర్ గుణవంత్ రావు, నందు. మొత్తం 8 మంది నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఈరోజు తేదీ 22/05/2026 న ూ1 సిదాం ఈశ్వర్,ూ2 పెందూర్ కృష్ణ,ూ3 కోట్నాక్ సూర్యభాన్‌లను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడా రూరల్ సీఐ సిహెచ్ రమేష్ వెల్లడించారు. నిందితుల వద్ద నుండి ఒక బొలెరో వాహనం, 3 సెల్ ఫోన్లు, రూ.2,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ మాట్లాడుతూ, "చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమే. ఎలాంటి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదు. ఎవరైనా నేరానికి పాల్పడినట్లు అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. వ్యక్తులను కట్టివేయడం, దాడి చేయడం, బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న జర్నలిస్టులు



సంగారెడ్డి ,నారాయణఖేడ్, మే, 22 : నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా స్టాఫర్ బుజ్జం ఆంజనేయులు కుమారుడు శ్రీ వర్ధన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణఖేడ్‌కు చెందిన జర్నలిస్టులు ఎం. ఖైసర్, ఫయాజ్, ఇబ్రహీం పాల్గొని శ్రీ వర్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## వివాదంగా త్రిభాషా విధానం

మొదటిపేజీ తరువాయి...

విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్థక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యా హ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడు తున్నారు.అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులుఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్య ంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయం త్రం 4గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తు న్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్‌గా మజీద్ నియామకం



కొత్తగూడెం సింగరేణి మే 22: కొత్తగూడెం మైనారిటీ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఎండి మజీద్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ప్రెసిడెంట్ గా నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వ శాఖ డిస్ట్రిక్ట్ మైనారిటీ ప్రెసిడెంట్ ఎండి. మహమూద్ ఖాన్, కాంగ్రెస్ డిసిసి ప్రెసిడెంట్ దేవి ప్రసన్న, నియోజకవర్గ ప్రెసిడెంట్ గౌస్, ఐఎన్టియూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో

**హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టియుసి నేత రజాక్**


వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో పదవులు చేపట్టి మంచి పేరు తెచ్చుకున్న సీనియర్ కాంగ్రెస్ నేత మజీద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగిందన్నారు. ఆయన ఏ పనినైనా అంకిత భావంతో ముందుండి నడిపిస్తారని మైనార్టీ లో వున్నా పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా పాలనలో వారిని ఆదుకుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ ప్రెసిడెంట్ మజీద్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులకు మైనారిటీ చైర్మన్ మహమూద్, కాంగ్రెస్ నాయకులశీదరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకునూరి కనకరాజు, ఖమర్, గౌస్, మైనుద్దీన్, రషీద్ ఖాన్,నగేష్, గౌస్ యండి, మౌలాలి, అజ్జు, కాంగ్రెస్ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# భారత్ ఎన్నటికీ తలవంచదు

మొదటిపేజీ తరువాయి...

బీఎస్ఎఫ్ నేరుగా రాష్ట్ర పోలీసులు, జిల్లా కలెక్టర్లు, విలేజ్ పట్వారీల సమన్వయంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను విస్తరించుకోవాలని, అక్రమ చొరబాటుదారులను, పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించాలని అమిత్‌షా సూచించారు. పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపుర రాష్ట్రాలను కలుపుకుని కలుపుతూ సెక్యూరిటీ గ్రిడ్ ఏర్పాటు జరుగుతుందని, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హోం శాఖ త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. వామపక్ష తీవ్రవాదం నిర్మూలనపై మాట్లాడుతూ, సమస్యను కంట్రోల్ చేయడం కేవలం భద్రతగా చూడరాదని, ఈ బెడదను సమూలంగా పెకిలించాల్సిందేనని అన్నారు. వాపక్ష తీవ్రవాదం ఎలా నిర్మూలించామో అదే రేతిలో చొరబాటుదారులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఫ్రంట్‌లైన్ జవాన్లకు సహకరించేందుకు ఉన్నతస్థాయి డెమోగ్రఫీ మిషన్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్టు అమిత్‌షా ప్రకటించారు. దేశభద్రతకు బీఎస్ఎఫ్ అందిస్తున్న సేలను అమిత్‌షా ప్రశంసించారు. 1965లో బీఎస్ఎఫ్‌ను కేవలం 25 బెటాలియన్లతో ప్రారంభించగా ఇప్పుడది 2,70,000 మందితో పటిష్టమైన దళంగా ఏర్పడిందని, ప్రపంచంలోనే అతిపెద్ద సరిహద్దు రక్షణ దళంగా నిలిచిందని అన్నారు. సరిహద్దుల పటిష్టత విషయంలో బీఎస్ఎఫ్ ఎప్పుడూ వెనుకంజ వేయలేదన్నారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా శత్రువును చిత్తుచేస్తూ వచ్చారని, దేశం ఎప్పుడూ తలవంచుకునే పరిస్థితి రాలేదని అన్నారు. విధి నిర్వహణలో అసమాన సేవలందించిన బీఎస్ఎఫ్ సిబ్బందిని హోం మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు.

# అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం





**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లాలో ఆకస్మికంగా పెట్రోలింగ్ వ్యవస్థను తనిఖీ చేసిన ఎస్పీ**

జగిత్యాల, మే 22 : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

మొదటిపేజీ తరువాయి...

కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎ÷--÷-లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

## మక్కరైతుల బొక్కబోర్లా

మొదటిపేజీ తరువాయి...

కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యా యి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపులు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల ధాన్యం తూకం వేసి మూడు రోజులైనా, లారీలు వస్తలేవని సంచులు తీసుకుని పోవడం లేదు. తూకం వేసిన బస్తాలు ఎండల్లోనే ఎండిపోతున్నాయి. డ్రైవర్లకు రూ.2 ఇస్తేనే లారీలు వస్తాయని చెబితే దానికీ ఒప్పుకున్న రైతులు అందుకు కూడా సరే అంటున్నారు.. అయినా లారీలు వస్తలేవని అంటున్నారు.

జననినాదం
శనివారం 23 మే 2026

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు చేరేలా చర్యలు • ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక సమావేశంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**





**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 22:** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రస్తుతం ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, చేయూత పెన్షన్, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్, మహిళా శక్తి బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు వంటి పథకాలను అర్హులైన వారికి అందజేస్తోందని పేర్కొన్నారు.వచ్చే నెల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కుటుంబ జీవిత బీమా, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు అందించే కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం, ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సాహానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పేదలకు సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయాలని సూచించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్, ఆర్డీవో లోకేశ్వర్ రావు పాల్గొన్నారు.అంతకుముందు ముఖ్యమంత్రి సందేశాన్ని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ చదివి వినిపించారు. వ్యవసాయ, ఉద్యానవన, గృహనిర్మాణ, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖల అధికారులు తమ శాఖల కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బాలిక విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**




**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 22:** దళితుల బాలబాలికల విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ దళిత బాల బాలికల విద్యను ప్రోత్సహించారని తెలిపారు. సంఘసంస్కర్తగా దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి దురాచారాలను నిర్మూలించడం కోసం కృషి చేశారని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహానుభావులు చూపిన ఆదర్శనీయ మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(యు)లో నకిలీ పత్తి విత్తనాల ముఠా బట్టబయలు

**5.45 క్వింటాళ్ల విత్తనాల స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్**





**జననినాదం,సిర్పూర్ (యు),ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 22:** జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు నిర్వహిస్తున్న ప్రత్యేక నిఘాలో భాగంగా సిర్పూర్ (యు) మండలంలో భారీగా నకిలీ విత్తనాలు పట్టుబడ్డాయి. మొత్తం 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ వెల్లడించారు.శుక్రవారం సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై విక్రమ్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి 152 ప్యాకెట్లలో సుమారు 68 కిలోల పత్తి విత్తనాలు లభించాయి. ఒక్కో ప్యాకెట్‌లో సుమారు 450 గ్రాముల చొప్పున విత్తనాలు ఉండగా, వాటిపై ప్రభుత్వ అనుమతులకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్, హాలోగ్రామ్, లాట్ నెంబర్ వంటి గుర్తింపులు లేకపోవడం గుర్తించారు.దీంతో వ్యవసాయ శాఖ అధికారికి సమాచారం అందించగా, పరిశీలన అనంతరం వాటిని నకిలీ పత్తి విత్తనాలుగా నిర్ధారించారు. అనంతరం ఆసిఫాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా, గత రెండు నెలలుగా రైతులకు విక్రయించేందుకు పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు నిల్వ చేసినట్లు తేలింది.నిందితుడు నైతం జంగు ఇంటి వద్ద మరో 1100 ప్యాకెట్లలో 4.90 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సీజ్ చేశారు.నిందితుల వివరాలుమంగునాథ్ (64), జూనపాని, మధ్యప్రదేశ్; ప్రస్తుతం ఇంద్రవెల్లి ,నైతం జంగు (40), సిర్పూర్ (యు) మండలంఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.రైతులు ప్రభుత్వ అనుమతులు ఉన్న విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. నకిలీ విత్తనాల కేసును ఛేదించడంలో కృషి చేసిన డీఎస్పీ అశోక్, ఎస్సై విక్రమ్, కానిస్టేబుళ్లు నాగేంద్రబాబు, నాగేంద్రలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 22:** జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు జిల్లాలో చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మట్ అధికారులకు సూచించారు.శుక్రవారం న్యూ ఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి, గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో, కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో జల్ జీవన్ మిషన్ అమలు తీరు, ఇంటింటికి తాగునీటి సరఫరా, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు పారిశుధ్య పనులను సమర్థంగా అమలు చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఈఈ సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 22:** జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ లోని గోదామును ఏసీఎస్ఓ వేణుగోపాల్, నస్పూర్ మండల తహసిల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని గోదాం నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ఎదుట వివోఏల నిరసన



**ననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 22:** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వివోఏ జేఏసీ నాయకులు శుక్రవారం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వివోఏ జిల్లా ఉపాధ్యక్షులు మొహర్లే శ్రీధర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమకు తగిన గుర్తింపు, భద్రత కల్పించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా కనీస వేతనాలు అమలు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులు వెంటనే చెల్లించాలని, పదోన్నతుల అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో వివోఏలు,సుజాత అడ పార్వతి,అరుణ్, యాదవ్ రావు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 22:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వం 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పింఛనుదారుల జీవన ప్రామాణికరణ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన పింఛన్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు దశల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాంగులకు మోటరైజడ్ వాహనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి వ్యాపార, వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఈ అంశాలపై రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జననినాదం

శనివారం 23 మే 2026

# కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్




**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 22:** 2026-27 విద్యా సంవత్సరానికి గాను కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 తరగతి వార్షిక పరీక్షలలో 7.0 సి జీ.పి.ఎ. ఆపై మార్కులు సాధించి కార్పోరేట్ (ఇంటర్) కళాశాలలలో ప్రవేశం పొందగోరు జిల్లాకు చెందిన ఎస్. సి./ ఎస్.టి./ బి.సి./ మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు ఆన్ లైన్ లో www.telanganaepass.gov.in వెబ్ సైట్ లో ఈనెల 20వ తేదీ నుండి జూన్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతి మెరిట్ ఆధారంగా సి.జి.జి. ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మీ- సేవ నుండి పొందిన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మొబైల్ నెంబర్, ఈ -మెయిల్ ఐడి, 10వ తరగతిలో 7, ఆపైన గ్రేడ్ పాయింట్ (400 పైన) మార్కులు కలిగిన విద్యార్థులు మార్కుల మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బి.ఎ. ఎస్./ హెచ్.పి.ఎస్. విద్యార్థులు పాఠశాల/ సంబంధిత జిల్లా అధికారి ద్వారా మ్యాపింగ్ చేసుకోవాలని, సి.బి.ఎస్.సి. విద్యార్థులు జిల్లా అధికారి ద్వారా 10వ తరగతి వివరాలు నమోదు చేసుకోవాలని, సర్టిఫికెట్ (4వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలంగాణలో చదివి ఉండాలి), వసతి గృహ బోనఫైడ్ సర్టిఫికెట్ (ప్రభుత్వ ఎస్. సి./ ఎస్.టి./ బి.సి. వసతి గృహ విద్యార్థులు మాత్రమే) కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 22:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం కేంద్రంలో గల స్టేట్ బీర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మీ రైస్ మిల్ లను మండల తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని, ఈ క్రమంలో అవసరమైన అమాలిన సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. టేకుమట్ల లోగల బాలాజీ గోదాం, కుందారంలో గల అన్నపూర్ణ రైస్ మిల్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలో గల గాయత్రి రైస్ మిల్ ను తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ప్రక్రియ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తిచేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 22:** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మండల తహసీల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, గోదాంలో ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుండటంతో పాటు హమాలీల సమస్యపై కార్మికులు, రైతుల నుండి ఫిర్యాదులు, హమాలీల కొరత కారణంగా ధాన్యం అన్‌లోడింగ్, లోడింగ్ పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో కార్మిక శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన హమాలీలను తక్షణమే ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గోదాం ఇన్‌చార్జ్, అధికారులు విధుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా స్వీకరించి వేగంగా అన్‌లోడింగ్ చేపట్టాలని సూచించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా తగిన సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వస్తున్న ధాన్యం పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నిల్వ చేయడానికి, అన్‌లోడింగ్ ప్రక్రియను సులభతరం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు వర్షాలు, ఇతర ఇబ్బందుల వల్ల నష్టపోకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా ఎర్రమట్టి దందా!



కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలం చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎర్రమట్టి దందాకి పాల్పడిన ఘటన వెలుగు చూసింది. ఈ క్రమంలో టిప్పర్ ఓనర్లు వెంకన్న గౌడ్, పురం వంశీ మరియు జానపాటి రామకృష్ణ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా చింతకుంట్ల గ్రామంలో ఎర్రమట్టి దందా జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆ చోటికి వెళ్లగా రెండు టిప్పర్ల నిండా ఎర్రమట్టి పూసుకొని కొండమల్లేపల్లిలో అమ్ముదామని వెళు న్నారు. టిప్పర్ బండి నెంబర్ 1 TS 04UD 1337. 2 బండి నెంబర్ TS 05 UF5707 నెంబర్ గల బండ్లు ఉన్నాయి. డ్రైవర్ కళ్ళు భూపాల్ రెడ్డిని విచారించగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టి దందా చేయడం చూసి వెంటనే రెండు టిప్పర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

# రుద్రంపూర్ నాలేరియా ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు



రుద్రంపూర్, మే 22 : గత రెండు రోజులుగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో కార్మికుల క్వార్టర్లలో విద్యుత్ వినియోగం అధికమైంది. పెరిగిన లోడ్‌తో పాటు ఎండ తీవ్రత కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం రుద్రంపూర్ నాలేరియా ప్రాంతంలో ఉన్న పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్ (PMT)లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రికల్ సిబ్బంది వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న ఆయిల్ కారణంగా మంటలు మరింత వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. పెద్ద ప్రమాదం తప్పడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# జనక్ ప్రసాద్ కృషితోనే కోటి మంది కార్మికులకు లబ్ది

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం
## కార్మిక పక్షపాతి రేవంత్ రెడ్డి
## ఐఎన్టీయూసీ నాయకులు




**జననినాదం,తాండూర్ 22:** కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ చూపిన చొరవతోనే రాష్ట్రంలోని కోటి మంది కార్మికులకు లబ్ధి చేకూరిందని ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ రాములు వెల్లడించారు. శుక్రవారం తాండూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జనక్ ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతన సవరణలపై సమగ్ర నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడంతోనే తాజా వేతన పెంపు అమలు సాధ్యమైందన్నారు. కార్మిక పక్షపాతి ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. సింగరేణిలో గత ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిచినప్పటి నుంచి రెండున్నరేళ్లుగా కార్మిక సమస్యలపై యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొన్ని యూనియన్లు కొత్త నాటకాలు మొదలుపెట్టి, సమ్మెలు, ధర్నాలు పేరిట కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఈ కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో షిఫ్ట్ వేళలను మార్చి కార్మికులకు ఉపశమనం కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. బెల్లంపల్లి ఏరియాలో కార్మిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి మనుగడకు కొత్త గనులే ఆధారమని, గోలేటి--మహావీర్ ఖనిజ ప్రాజెక్టులు ఓపెన్‌కాస్ట్‌ల రూపంలో ప్రారంభించడానికి యాజమాన్యం చిత్తశుద్ధి చూపాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలోనే బొగ్గు బావుల ప్రైవేటీకరణకు కేంద్రం నిర్ణయం తీసుకున్నప్పటికీ స్పందించని కవిత ఇప్పుడు కార్మిక హక్కులను కాపాడతానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కార్మిక హక్కుల సాధన ఐఎన్టీయూసీతోనే సాధ్యమని, ఐఎన్టీయూసీ సాధించిన హక్కులను ఇతర సంఘాలు తమ ఖాతాలో వేసుకోవడం విచారకరమన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శులు మాధవ్, కృష్ణచంద్రకుమార్, మాసాడి నారాయణ, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్



ఏన్కూర్: గ్రామ స్థాయిలో జరుగుతున్న పనులు ఏ విధంగా ఉన్నాయో స్వయంగా ఉదయం 6:30 గంటలకు ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశానికి చేరుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. అనంతరం మండలంలోని ఏన్కూర్, జన్నారం, తదితర ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలతో పని ప్రదేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె, పనిచేసే కూలీలకు సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సౌకర్యం, షెడ్ నెట్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి పంచాయతీలో గ్రామ కార్యదర్శి 6 గంటలకు సమయానికి పని ప్రదేశానికి చేరుకుని పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

అదేవిధంగా మండలం లో ఉపాధి కూలీల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాగ్యశ్రీకి సూచించారు. అనంతరం ఏన్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో రివ్యూ మీటింగ్ జరిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో భాగ్యశ్రీ, ఏపీడి చలపతిరావు, ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ, వివిధ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గన్నేరు పప్పు తిని ఆత్మహత్యాయత్నం..

## నిన్న కొడుకు నేడు తల్లి మృతి

జడ్చర్ల: కుటుంబంలో జరిగిన చిన్నపాటి క్షణికావేశంలో తల్లి, కొడుకు గన్నేరు పప్పు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా నిన్ననే కొడుకు రవి మృతి చెందగా జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నేడు తల్లి మీనాక్షి కూడా మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. దీంతో ఈ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో తీవ్ర కలకలం రేపింది. మీనాక్షి కుటుంబ మున్సిపాలిటీలోని ఇంద్ర నగర్ కాలనీలో నివాసం ఉంటుంది. ఈ క్రమంలోనే ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య చిన్న గొడవ జరగడంతో తల్లి కొడుకు ఇద్దరు గన్నేరు పప్పు తిని ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఇద్దరిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించి కొడుకు రవి(26) మృతి చెందాడు. తల్లి మీనాక్షి పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా ఆస్పత్రిలోనే వెంటిలేటర్ పై చికిత్స పొందుతుంది. ఈ క్రమంలోనే తల్లి మీనాక్షి(52) కూడా పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది. కాగా ఇందులో కొడుకు రవికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. క్షణికావేశంలో తల్లి కొడుకు గన్నేరు పప్పు తిని ఒకేసారి మృతి చెందడంతో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో ఆ కుటుంబం తీవ్ర అశోక సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనపై విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భర్తపై దాడి

చుంచుపల్లి, మే 22 : చుంచుపల్లి మండలంలోని శ్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గీతం ప్రవళిక భర్త రాజీవ్ గాంధీపై శుక్రవారం రాత్రి దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో సర్పంచ్ గెలుపునకు కృషి చేసిన బొల్లి కార్తీక్‌పై అదే పంచాయతీకి చెందిన కట్ట శ్రీనివాస్, నేరేడుమల్లి నవదీప్ ఈ ఏడాది మార్చి 20న దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో బొల్లి కార్తీక్ ముక్కు ఎముక విరిగినట్లు తెలిసింది. బాధితుడు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసుకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్ ఏప్రిల్ 21న వచ్చినట్లు సమాచారం. ఈ కేసులో నిందితులైన శ్రీనివాస్, నవదీప్‌లను గురువారం పోలీసులు రిమాండ్‌కు పంపించారు.

# మురుగు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు



**జననినాదం,తాండూరు 22:** రాబోయే వర్షాకాలంలో 7వ వార్డులో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తలెత్తకుండా తాండూరు గ్రామపంచాయతీ ముందస్తు చర్యలు శుక్రవారం ప్రారంభించింది. కాబ్రస్తాన్ ప్రాంతం నుంచి వెళ్లే కచ్చా నాలను జేసీబీ సహాయంతో తీయించి, డ్రెయిన్‌ను శుభ్రపరిచే పనులు నిర్వహించారు. పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, జిల్లా కాంగ్రెస్ యూత్ సెక్రెటరీ, 7వ వార్డు సభ్యుడు ఎండి జుబేర్ స్వయంగా పర్యవేక్షించారు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఈ చర్యలు మేలు చేస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# వేతనాల పెంపు నిర్ణయంతో కార్మికుల సంబరాలు



**జననినాదం,తాండూరు 22:** తెలంగాణలో 1.11 కోట్ల మంది కార్మికులకు కనీస వేతనాలు పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంపై తాండూరులో కార్మికులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. తాండూరు మండలం ఐబీ చౌరస్తా మెయిన్ రోడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎంపీ వంశీ కృష్ణ వారి ఫోటోలకు కాంగ్రెస్ నేతలు, కార్మికుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. తరువాత కార్యకర్తలు పటాకులు పేలుస్తూ, పరస్పరం మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్, శంకర్ గౌడ్, మోమిన్ అలీ, పుట్ట శ్రీనివాస్, నవీన్ పటేల్, మాసడీ ప్రభాకర్, భీమా రాజు కుమార్, కటికల మల్లేష్, వెంకటేష్ గౌడ్, జవీద్, పెద్దబోయిన రవి, గౌస్, వేణు, కౌయిల్ పటేల్, కొయ్యడ రవి, గంగారాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఇంటి పైకి దూసుకెళ్లిన లారీ



గన్నేరువరం: మండల కేంద్రం గన్నేరువరం ఇరుకు రోడ్లతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ఐకెపి వరి ధాన్యం తరలించే లారీ అదుపుతప్పి ఓ ఇంటి ముందు ఉన్న డ్రైనేజీలో ముందు టైరు కూరుకుపోయింది. బస్తాల లోడ్‌తో ఉన్న లారీ ఇంటి మీదకు ఒరిగిపోయింది. పూర్తిస్థాయిలో లారీ ఇంటి మీదకు పడిపోకుండా నిలవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ పూర్తిగా ఇంటిపై పడినట్లయితే ఇల్లు పూర్తిగా ధ్వంసమై ఇంటిలోని వారు ప్రమాదానికి గురయ్యేవారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ఇరుకుగా ఉండడం మూలంగానే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సంపాదకీయం

## మారుతోన్న బెంగాల్...

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది. చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు.స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది.15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది.15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు.. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి.బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది.ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి.అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది. వాటిని అందకుండా టీఎంసీ కార్యకర్తలు తమ వద్ద ఉంచుకున్నారు. ఆ ఆధార్ కార్డులు మొత్తం బిజెపి కార్యకర్తలవి. పశ్చిమ బెంగాల్లో ఎలక్షన్ కమిషన్ సర్ అనే విధానాన్ని అవలంబించింది. అందులో ఆధార్ కార్డును కూడా స్వీకరించింది. ఆధార్ కార్డును అందకుండా చేసి బిజెపి కార్యకర్తల ఓట్లను దూరం చేయాలని మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలు భావించారు. ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించిన తర్వాత.. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన అన్యాయం వెలుగులోకి వచ్చింది. అయితే ఇది కేవలం ఒక వార్డు పరిధిలోనే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని అక్కడి బిజెపి నాయకులు చెబుతున్నారు.ఆధార్ కార్డులను దగ్గర పెట్టుకొని బిజెపి కి ఓట్లు పడకుండా చేసేందుకు టీఎంసీ కార్యకర్తలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడ్డారు. చివరికి పోస్టల్ శాఖను కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆధార్ కార్డులను అందకుండా చేశారు.. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తల దుర్మార్గాలు సాగలేదు. చివరికి ప్రజాస్వామ్యంలో అణిచివేతకు అవకాశం లేదని బెంగాల్ ప్రజలు తీర్పు చెప్పాచివరికి బెంగాల్ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చికెన్ నెక్ రహదారి బిఎస్ఎఫ్ ఆధీనంలోకి వచ్చేసింది. తద్వారా ఇక్కడ కంచె నిర్మాణం వేగవంతం కానుంది. అంతేకాదు ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది.

## విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

**తొలిసారిగా ఏర్పాటు చేసిన ఏపి ప్రభుత్వం**

**లాంఛనంగా ప్రారంభించిన హోంమంత్రి అనిత**



విశాఖపట్నం,మే22: విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ..పోలీసువారికి వర్తించేఆరోగ్య భద్రత.. హోంగా ర్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపా రు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ది పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

## పిడుగుపాటుకు మూడు పశువులు మృతి



నాగర్ కర్నూలు : అకాల వర్షాలతో రైతులు, పశు యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరికొందరు వడదెబ్బకు కల్లాల వద్దే ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు అకాల వర్షాలతో కల్లాల్లో నిలువ ఉంచిన ధాన్యం తడిసిపోతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశు యజమానులు సైతం అకాల వర్షాలు, పిడుగుపాటుతో నష్టాలపాలువుతున్నారు. తాజాగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లిలో శుక్రవారం భారీ వర్షానికి తోడు పిడుగుపాటుతో మూడు పశువులు మృతి చెందాయి. బుద్ధుల శేఖర్ అనే రైతు పొలంలో కట్టేసి ఉంచగా ఈ ప్రమాదం జరిగింది. సుమారు రూ.2 లక్షల నష్టం అంచనా జరిగిందని బాధితుడు వాపోయాడు. జీవనాధారం కోల్పోయ్యాయమని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు.

## కాళేశ్వరంలో మధిర జడ్జి పూజలు



మహదేవపూర్ మే 22: సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఖమ్మం జిల్లా మధిర జడ్జి కల్పనా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలకగా, స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# రైలులో వదిలేసిన పెట్టెలోని మృతదేహంపై వీడిన మిస్టరీ..

## కుమార్తెను హత్య చేసిన తండ్రి



లక్నో: రైలు స్లీపర్ కోచ్‌లో వదిలేసిన పెట్టెలోని యువతి మృతదేహం మిస్టరీని పోలీసులు ఛేదించారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. ఒక యువకుడితో సంబంధం నేపథ్యంలో కుమార్తెను ఆమె తండ్రి హత్య చేసినట్లు నిర్ధారించారు. మే 17న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని గోమతి నగర్ స్టేషన్‌లో ప్రయాణాన్ని ముగించిన ఎక్స్‌ప్రెస్ రైలు స్లీపర్ కోచ్‌లో వదిలేసిన ఇనుప పెట్టె, ఒక బ్యాగ్‌ను క్లీనింగ్ సిబ్బంది గుర్తించారు. రక్తం మరకలు ఉండటంతో అనుమా నించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇనుప పెట్టె తాళం పగులగొట్టి చూడగా మహిళ మొండెం అందులో ఉన్నది. కాళ్లు, చేతుల భాగాలు మరో సంచిలో ఉన్నాయి. కాగా, ఆ రైలు ప్రయాణిం చిన స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌ను రైల్వే పోలీసులు పరిశీలించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు నిందితులను గుర్తించారు. మృతురాలైన 15 ఏళ్ల షబ్బాను ఆమె తండ్రి తన బంధువులతో కలిసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. కుషినగర్‌కు చెందిన బిగ్గన్ అన్సారీ, అతడి సోదరి నూర్జహాన్, బావ ముజిబుల్లాను అరెస్ట్ చేశారు. వారిని ప్రశ్నించి హత్యా వివరాలను పోలీసులు తెలుసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మరో వర్గం అబ్బాయితో కుమార్తె షబ్బా ఫోన్‌లో మాట్లాడటాన్ని తండ్రి అన్సారీ గమనించాడు. ఆమెను హెచ్చరించినా అతడితో సంబంధాన్ని కొనసాగించింది. ఈ నేపథ్యంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇద్దరు కుమార్తెల మాదిరిగా చిన్న కుమార్తె షబ్బా కూడా చేస్తుందని అన్సారీ అనుమానించాడు. సమాజంలో గౌరవాన్ని కోల్పోతానన్న భయంతో ఆమె హత్యకు కుట్ర పన్నాడు. తన భార్య, ఇద్దరు కుమారులను బంధువుల ఇంటికి పంపాడు. కాగా, మే 16న సోదరి నూర్జహాన్, బావ ముజిబుల్లాతో కలిసి కూతురు షబ్బాను తండ్రి అన్సారీ హత్య చేశాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆ తర్వాత మృతదేహాన్ని ముక్కలుగా నరికి తలను గ్రామ చెరువులో పడేసినట్లు చెప్పారు. మొండెంను ఇనుప పెట్టెలో, నరికిన కాళ్లు , చేతులను మరో సంచిలో ప్యాక్ చేశారని వివరించారు. ఆ తర్వాత ముగ్గురూ కలిసి ఆ పెట్టె, సంచితో సహా ఇంటి నుంచి 4 కిలోమీటర్ల దూరం ప్రయాణించి కుషినగర్‌లోని తమ్కుహి రోడ్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారని పోలీస్ అధికారి తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైలులోని స్లీపర్ కోచ్‌లోకి ఎక్కి పెట్టె, సంచిని ఒక బెర్త్ కింద వదిలేసినట్లు చెప్పారు. అనుమానం రాకుండా పక్కనే ఉన్న ఏసీ కోచ్ నుంచి వారు దిగినట్లు వివరించారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.


# దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జననినాదం,నిర్మల్ మే 22 :** కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుప డిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపిం చారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమఅవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్ దంపతులు



జయశంకర్ భూపాలపల్లి,మే 22: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతు న్న సరస్వతి నది అంత్య పుష్కరాల్లో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులుశుక్రవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. త్రివేణి సంగమంలో గురువారం పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ దంపతులు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు, ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రాలు, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం స్టాళ్లలో ఏర్పాటు చేసిన దసలి పట్టు వస్త్రాల స్టాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టస్సార్ పట్టు వస్త్రాలు తయారీ విధానం గవర్నర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, సరస్వతి ఘాట్ వద్ద జరుగుతున్న కాశీ పండితుల నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యాధునికు అద్దం పడుతున్నా యని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించి, అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన..

# గ్రంథాలయం చైర్మన్ అంజయ్య

## -క్వింటాలుకు రూ 3699/- ఎకరానికి 10-క్వింటాలు మాత్రమే కొనుగోలు -సుధాకర్ రెడ్డి

రాయికోడ్ :మే 22: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని మార్కెట్ యార్డు లో మరియు సింగీతం నల్లంపల్లి సొసైటీ లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ యం.సుధాకర్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ అంజయ్య ఇందుకు ప్రభుత్వం మద్దతు ధర 3699/-కల్పించిందని ప్రజలు దళారులని నమ్మి తక్కువ ధరకు



విక్రాంచకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లో విక్రహించి రైతులు లాభం చెకురలాని కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు, ఇందులో పాల్గొన్న వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ సతీష్ కుల్కర్ని, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, మాజీ ఎంపీపీ బస్వరాజ్ పటేల్, సర్పంచులు గురుదాస్,బస్వరాజ్,మాజీ సర్పంచ్ కేదారనాథ్, మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ పిఏసిఎస్ చైర్మన్లు నజీర్ అహ్మద్, నాగశెట్టి, వ్యవసాయ అధికారి సారిక, మండలం లోని ఏఈఓలు,పిఏసిఎన్ సెక్రటరీ విజయ్,మహబూబ్,నాయకులు రఫీక్,బాలయ్య,స్వామిదాస్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

జహీరాబాద్/టౌన్: మే 22: శుక్రవారం రోజు న్యాల్ కల్ మండలం ముంగి చౌరస్తా యస్.ఎల్.ఆర్.ఫంక్ష న్ హాల్ లో జరిగిన (బిఆర్ ఎస్ మండల మాజీ అధ్యక్షు లు)ఎల్చల నర్సింహారెడ్డి సోదరుని కుమార్తె ల నూతన వస్త్రా ధారణ కార్యక్ర మంలో ఎస్సి కార్పొరే షన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని చిన్నారులను ఆశీర్వ దించారు,ఈ కార్యక్ర మంలో మాజీ జడ్పీటీసీ



భాస్కర్,మాజీ సర్పంచ్ సత్యనారా యణ,అప్పారావుపాటిల్,రాజేందర్ రెడ్డి,చెంగల్ జైపాల్, ప్రవీణ్,మైపాల్,పవన్ రాథోడ్,మేఘనాథ్,తది తరులు ఉన్నారు.

# జీవించే హక్కుకు విఘాతం!




నేరం రుజువయ్యేవరకు ప్రతి నిందితుడూ నిర్దోషే అన్నది సహజ న్యాయసూత్రం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 నిర్దేశం ప్రకారం... ప్రతి పౌరుడికీ జీవించే హక్కు ఉంది. దానిని అకారణంగా కానీ, ఏ కారణంగానైనా కానీ నిర్దాక్షిణ్యంగా హరించడం న్యాయసూత్రాలకు విరుద్ధం. కానీ, దేశంలో వివిధ కేసుల్లో 5 లక్షల 30 వేల మందికి పైగా జైళ్లలో ఉంటే, అందులో 75 శాతం మంది నేరం రుజువు కాకుండానే అప్రకటిత కారాగార శిక్ష అనుభవించాల్సి రావడం విచారకరం. విచారణలో తీవ్రమైన జాప్యం, న్యాయాన్ని పొందలేని నిందితుల కుటుంబ నేపథ్యం, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో పాలకుల నిరంకుశ, ప్రతీకార భావన- అనేకమంది ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గిపోవడానికి కారణమవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకూ, సహజ న్యాయసూత్రాలకూ తీవ్రమైన విఘాతం కలిగిస్తోంది. 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకుడు ఉమర్ ఖలీద్‌ను ఉపా చట్టం కింద అరెస్టు చేసి ఐదేళ్లు దాటుతోంది. ఇంతవరకూ విచారణ ప్రారంభం కాలేదు. ఛార్జిషీట్ దాఖలు ప్రక్రియ కూడా నత్తనడకన సాగుతోంది. మధ్యలో బెయిల్ కోసం అనేకసార్లు ప్రయత్నించినా కోర్టులు నిరాకరిస్తున్నాయి. 'భారీ కుట్ర' అంటూ దర్యాప్తు సంస్థలు బనాయించిన ఆరోపణలనే ప్రాథమిక ఆధారంగా పరిగణించి, బెయిల్ ఇవ్వటానికి నిరాకరించడం రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తోంది. ఏళ్ల తరబడిన నిర్బంధం తరువాత నిందితులపై నేరం రుజువు కాకపోతే- వారు కోల్పోయిన జీవితాన్ని ఎలా తిరిగి ఇస్తారన్న ప్రశ్న కూడా చాలా విలువైనది. బ్రిటీషు పాలకులు భారత పౌరులపై ప్రయోగించిన నిర్బంధ, నిరంకుశ చట్టాలకు గంపగుత్త రూపం ఉపా. ఈ చట్టంలోని సెక్షన్ 43డి (5) ప్రకారం- దర్యాప్తు సంస్థ చూపించిన ప్రారంభ ఆధారాలనే నిజమన్నట్టు కోర్టులు భావించి, నిందితులకు బెయిల్ ఇవ్వకూడదనేది అత్యంత కఠినమైన నిబంధన. పూర్తి విచారణ జరపకుండానే ఎన్నేళ్లయినా జైలులో బంధించడం పట్ల అనేకమంది న్యాయనిపుణులు, ప్రజాస్వామ్యవాదులు మొదటినుంచీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. మత ప్రాతిపదికన పౌరసత్వ చట్ట సవరణ తీసుకురావటాన్ని దేశంలో అనేకమంది వ్యతిరేకించగా, ఉమర్ ఖలీద్ వంటి వారూ నిరసన ఉద్యమంలో పాల్గొన్నారు. అది రాజ్యాంగబద్ధమైన హక్కు. అదెలా భారీ కుట్ర, దేశద్రోహమూ అయిందో దర్యాప్తు సంస్థలు ఇంతవరకూ ఒక్క రుజువూ చూపలేదు. అయినప్పటికీ పదేపదే బెయిల్ నిరాకరణ కొనసాగుతోంది. ఉపా లాంటి కేసుల్లో సైతం నిందితులను ఏళ్ల తరబడి నిర్బంధించడం సరైంది కాదని, అక్కడ కూడా బెయిల్ పొందటాన్ని హక్కుగా భావించాల్సి ఉంటుందని ఐదు రోజుల క్రితం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న వ్యాఖ్యానించడం- ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యాన్ని ముందుకు తెస్తోంది. 2019 -- 2023 మధ్య ఉపా చట్టం కింద 10,440 మందిని అరెస్టు చేసి జైళ్లలో ఉంచితే, ఇంతవరకూ విచారించి దోషులుగా తేల్చింది కేవలం 335 మందినే! మిగతా వారంతా కేవలం ఆరోపణలతోనే కారాగారాల్లో మగ్గుతున్నారు. ఇందులో మోడీ--అమిత్ షా హయాంలోని బిజెపి ప్రభుత్వం దురుద్దేశపూరితంగా బనాయించిన కేసులే ఎక్కువన్నది బహిరంగ రహస్యం. మోడీ రాజకీయ, పాలనాపరమైన విధానాలను ప్రశ్నించటమే దేశద్రోహమన్న తీరులో చట్టాలను దుర్వినియోగం చేయడం, దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. మానవీయ విలువలకు తలవొంపు. ఇక సాధారణ కేసుల్లో కూడా లక్షలాది మంది సామాన్యులు విచారణ, బెయిళ్లు లేకుండానే చీకటి జైళ్లలో కునారిల్లిపోతున్నారు. ఇందులో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతుల వారే అత్యధికంగా ఉండడం గమనార్హం. విశాఖ ఏజెన్సీలోని వందలాది మంది ఆదివాసీలు గంజాయి కేసుల్లో ఇరికించబడి, విచారణ లేకుండానే కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. న్యాయసహాయం అందకపోవడం, పెద్దఎత్తున ధనరూపంలో పూచీకత్తులు చెల్లించే ఆర్థిక స్తోమత లేకపోవడం వారి విలువైన జీవితాన్ని జైలు గోడలకే పరిమితం చేస్తోంది. రాజ్యాంగ సూత్రాలూ, న్యాయ సుభాషితాలూ మాటలకే పరిమితం కావడం వల్ల ప్రయోజనం లేదు. పాలకుల కక్షకు, రాజకీయ దురుద్దేశాలకూ చట్టాలూ, న్యాయవ్యవస్థ ఉపకరణాలు కాకూడదు. అందుకే న్యాయవ్యవస్థ పౌరుల రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడే నిబద్ధతతో వ్యవహరించాలి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నట్టు- "రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే మనుషుల మీదే దాని జయాపజయాలు ఆధారపడి ఉంటాయి."

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

### కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత



జగిత్యాల: మే 22 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం, పెగడపల్లి మండలంలోని బతికెపల్లి ఆరవెల్లి గ్రామల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, డిటి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి

### మాజీ మంత్రి జోగు రామన్న



జననినాదం,ఆదిలాబాద్ 22: పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. జొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జైనథ్, బేల, ఆదిలాబాద్ మార్కెట్ యార్డులలో జొన్న పంట కొనుగోళ్లను మాజీ మంత్రి శుక్రవారం పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో రైతులు రోజుల తరబడి లోపల ఉండాల్సి వస్తుందని , కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పంటను కాంటా చేస్తున్న రైతులకు పట్టీలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా మార్కెట్ యార్డులలో రైతుల పంట తడిసిపోయి నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. లారీలు, హమాలీలు, గోదాముల కొరత కారణంగా పంట కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. జిల్లాలో జొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలవనున్నట్లు వెల్లడించారు.

# వైసీపీలో కాపు నేతల యాక్టివ్



విజయవాడ,: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖామంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి. తాడిపత్రిలో సవాల్ చేస్తూ నిలిచారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ హడావిడి చేసేవారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. లిక్కర్ స్కాంతో ఎంతో కొంత వెనుకేసుకున్నారు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే రెడ్డి సామాజిక వర్గమే సింహభాగం లబ్ది పొందింది. అయితే ఇప్పుడు ఓటమి ఎదురు కావడంతో వారంతా సైలెంట్ అయ్యారు. రెడ్డి సామాజిక వర్గం వెళ్లిపోవడంతో కాపు సామాజిక వర్గంతో రాజకీయం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇది గ్రహించక కాపు నేతలు రెచ్చిపోతున్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్,బొత్స సత్యనారా యణ లాంటి వారితో రాజకీయాలు చేస్తున్నారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారితో మాట్లాడిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయిస్తున్నారు. వీరు సైతం జగన్ ఎంత చెబితే అంతా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని, పదవులను, ఆర్థిక ప్రయోజనాలను పంచుకున్న వారు మాత్రం ఇటువైపు చూడడం లేదు. అయితే ఇందులో జగన్ కుల ప్రయోజనం ఉంది. అది గ్రహించలేకపోతున్నారు వైసీపీలో ఉన్న కాపు నేతలు. తాము బాధితులుగా జగన్ చేతిలో మారిన వారు.. కాపులు అన్యాయానికి గురైపోతున్నారు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు.

గెలుపు ధీమా...: ఏపీలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా భావిస్తోంది.. అయితే అది ఎలా? ఆ పార్టీకి తెలియాలి. ఎందుకంటే ఆ పార్టీ ప్రజా పోరాటాలు చేయడం లేదు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం లేదు. గట్టిగా ప్రశ్నించడం లేదు కూడా. పోనీ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతున్నారా అంటే అదీ లేదు. నిన్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. కానీ చాలా నియోజకవర్గాల్లో అసలు ఈ ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు. పెద్ద పెద్ద నేతలు అంతా ముఖం చాటేసారు. అయినా సరే అధికారంలోకి వచ్చేస్తాం అన్న ప్రకటనలు మాత్రం విపరీతంగా వినిపిస్తున్నాయి. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2014 నుంచి 2019 మధ్య ఓకే.. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 ఎన్నికలను టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలను విచ్చలవిడిగా అమలు చేసేసింది. అభివృద్ధిని వదిలేయడంతో ప్రజలు దానిని ఒక నిర్లక్ష్యంగా గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ప్రజలు ఎలా భావించి కూటమికి అధికారం కట్టబెట్టారో.. అదే మాదిరిగా పాలన సాగుతోంది. ఒకవైపు కూటమిపాలనను పరిశీలిద్దాం. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిపై విషం చిమ్ముతుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ. ఇంకోవైపు పోలవరం నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఐటీ హబ్ గా మారుతుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రాయలసీమకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నా యి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నా యి. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల వేటనిషేధ భృతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్.. ఇలా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోంది. ఇన్ని జరిగాక కూడా తాము అధికారంలోకి వచ్చేస్తాం అంటూ పగటి కలలు కంటోంది వైయస్సార్ కాంగ్రెస్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్యకు రావడం లేదు. వస్తేగిస్తే ఆ పార్టీ నేతల అరెస్టు సమయంలో పరామర్శలకు వస్తున్నారు. ప్రజా పోరాటాల్లో పాల్గొనడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పై ఉన్న కోపంతో అమరావతిని పడకేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అస్తవ్యస్తం చేశారు. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాలతో మరోసారి అధికారంలోకి రావాలని భావించారు. అది మొన్నటి ఎన్నికల్లో వికటించిన ఆయన గుర్తించలేకపోయారు. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళ్తున్నారు. అయినా అధికారం వచ్చేస్తుంది అంటూ ధీమాతో ఉన్నారు. అది ఎంత మాత్రం తగదు కూడా..

## క్యాబ్ సర్వీసుల్లో సరికొత్త విప్లవం..

# కిలో మీటరుకు రూ. 8 మాత్రమే




హైదరాబాద్,: ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలు భారత్‌లో రైడ్ హైలింగ్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న వేళ.. ఇప్పుడు వీటికి గట్టి పోటీ ఇచ్చేందుకు వియత్నాం ఎలక్ట్రిక్ వెహికిల్ మేకర్ విన్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంది. అతి త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు చూస్తోంది. ఇది భారత క్యాబ్ సర్వీసుల్లో పెను సంచలనాలు సృష్టిస్తుందని భావిస్తున్నారు. చాలా తక్కువ ధరల్లోనే ఎలక్ట్రిక్ క్యాబ్ సేవలు అందిస్తూ మార్కెట్‌ను షేక్ చేయాలని చూస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం క్యాబ్ సర్వీసుల్లో ఉన్నటువంటి ఓలా, ఉబర్ వంటి కంపెనీలు కిలోమీటరుకు సగటున రూ. 12 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తుండగా..విన్‌ఫాస్ట్ కిలోమీటరుకు రూ. 8 తోనే సర్వీసుల్ని లాంఛ్ చేయాలని చూస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే ఇది చాలా తక్కువగా ఉండటంతో వినియోగదారుల్ని ఆకర్షించే అవకాశం ఉందని భావిస్తున్నారు. క్యాబ్ సర్వీసుల్ని భారీ ఎత్తున లాంఛ్ చేసేందుకు.. గ్రేటర్ నోయిడాలో సుమారు 1000 టర్కోయిజ్ (ఆకుపచ్చ-నీలం) కలర్ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌ను పార్క్ చేసి ఉంచారు. ప్రస్తుతం డ్రైవర్లను నియమించుకునే దశలో ఉంది. ఇక్కడ వారికి కూడా ఆకర్షించే జీతాలు ఆఫర్ చేస్తుండటం విశేషం. నెలకు రూ. 40 వేల ఫిక్స్‌డ్ శాలరీతో నియామకాల్ని చేపడుతోంది. దీంతో మరోవైపు ఈ ఉద్యోగాలపైనా ఆసక్తి పెరు గుతోంది. తొలి దశ సేవల్ని.. నోయిడా నుంచే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. విన్‌ఫాస్ట్ క్యాబ్ సర్వీస్ బుకింగ్ కోసం.. తన గ్రీన్ అండ్ స్మార్ట్ మొబిలిటీ ( సంస్థ యాప్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. ఈ జీఎస్ఎం సంస్థ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలతోనే కార్యకలాపాల్ని నిర్వహించనుంది. లైమో గ్రీన్ అనే ప్రీమియం ఎలక్ట్రిక్ ఓఖఎ ఇందులో కీలకంగా ఉంది. 3 వరుసల సీట్లతో ఉండే.. ఈ వెహికిల్ ప్రీమియం క్యాబ్ సెగ్మెంట్‌ను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. టెస్టింగ్ సమయంలో భారత రోడ్లపై ఈ వాహనం ఇప్పటికే దర్శనం ఇచ్చింది. విన్‌ఫాస్ట్ ఎఈ 5 ఎలక్ట్రిక్ క్రాసోవర్ కూడా క్యాబ్ సర్వీసుల్లో భాగం అవుతుందని భావిస్తున్నారు. ఇక్కడ విన్‌ఫాస్ట్ క్యాబ్ సర్వీసుల్లో కొత్త వ్యూహం రచిస్తోంది. వాహనాల తయారీ నుంచి క్యాబ్ సర్వీస్ వరకు మొత్తం నియంత్రణ వారి చేతుల్లోనే ఉండనుంది. ఇతర డ్రైవర్లు లేదా థర్డ్ పార్టీ యాప్స్‌పై ఆధారపడకుండా విన్‌ఫాస్ట్ వాహనాలనే.. వీరు నియమించిన డ్రైవర్లతోనే కార్యకలాపాలు నిర్వ హించనుంది. ఇటీవల బ్లూస్మార్ట్ క్యాబ్ సర్వీసులు నిలిచిపోవడంతో ఎలక్ట్రిక్ క్యాబ్ మార్కెట్లో ఏర్పడిన ఖాళీని.. భర్తీ చేయాలని విన్‌ఫాస్ట్ చూస్తోంది. భారత్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీకి కేంద్రం ప్రోత్సాహకాలు అందిస్తుంది ఈ క్రమంలోనే తమిళనాడులో తయారీ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్న సంస్థ.. ఇప్పుడు క్యాబ్ సర్వీసులతో నేరుగా వినియోగదారుల మార్కెట్లోకి ఎంట్రీ ఇస్తోంది.

## 'పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ వారధులుగా మారాలి'

### - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్



జూలూరుపాడు, మే 22 : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణ వారధులుగా మారి ప్రజల్లో అవగాహన పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి (ఖూా) బి.సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో '99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమం'నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపకొల్లు నందు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో శుక్రవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ?ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూమిని, ప్రకృతిని కాపాడుకోవడానికి పర్యావరణ స్పృహ ఎంతో అవసరమని, రాబోయే తరాల భవిష్యత్ నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఆయన పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడానికి అద్భుతమైన వేదికలని, కాబట్టి విద్యార్థులు అత్యధిక సంఖ్యలో వీటిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.జుమ్కీ లాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.మీరా సాహెబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాంకుతో సంబంధం లేకుండా మంచి ఇంజినీరింగ్ కాలేజీలో

# అడ్మిషన్లు పొందవచ్చా?




ఇంటర్ పూర్తి అయింది. ఎప్‌సెట్ కూడా రాశారు. కానీ ఆశించిన ర్యాంకు రాలేదు. ఇక మంచి కాలేజీలో బీటెక్ చదవలేమా..? భవిష్యత్తు ఆగిపోయిందా..? మధ్యతరగతి కుటుంబాల్లో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న ప్రశ్నలివే. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్ కలలతో ఎప్‌సెట్ పరీక్ష రాస్తున్నారు. అయితే అందరికీ మంచి ర్యాంకులు రావడం సాధ్యం కాదు. కొంతమంది విద్యార్థులు కేవలం కొన్ని మార్కుల తేడాతో మంచి కాలేజీలను కోల్పోతుంటే.. మరికొందరు కౌన్సెలింగ్ ప్రక్రియ, మేనేజ్‌మెంట్ కోటా, ప్రత్యామ్నాయ అడ్మిషన్ అవకాశాలపై సరైన అవగాహన లేక నిరాశలోకి వెళ్లిపోతున్నారు. ఇలాంటి విద్యార్థులకు ఇప్పుడు ఆశాకిరణంగా మారుతోంది "కాలేజ్ మెంటర్". విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించాలనే లక్ష్యంతో రాజశేఖర్ ప్రారంభించిన ఈ సంస్థ.. ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు సరైన కాలేజీలు, కోర్సులు ఎంపిక చేయడంలో సహాయం చేసినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ప్రత్యేకంగా ఎప్‌సెట్ ర్యాంకుతో సంబంధం లేకుండా కూడా ఏ ఏ కాలేజీల్లో అడ్మిషన్లు పొందవచ్చు..? ఎంత ఫీజు ఉంటుంది..? ఏ బ్రాంచ్‌కు భవిష్యత్తులో ఎక్కువ అవకాశాలు ఉన్నాయి..? హాస్టల్, ట్రాన్స్‌పోర్ట్, ప్లేస్‌మెంట్స్ పరిస్థితి ఎలా ఉంటుంది..? విద్యార్థి మార్కులకు తగ్గట్టు ఏ కాలేజీ సరిపోతుంది..? విద్యార్థి ఆలోచనలకు అనుగుణంగా కోర్సులు నిర్ణయించుకోవడంలో కూడా ఉచితంగా గైడెన్స్ ఇస్తున్నామని కాలేజ్ మెంటర్ ప్రతినిధులు చెబుతున్నారు. ఇప్పటి వరకు చాలామంది విద్యార్థులు "ర్యాంక్ రాలేదు అంటే ఇంజినీరింగ్ అయిపోయింది" అనే భావనలో ఉండేవారని.. కానీ వాస్తవానికి దేశవ్యాప్తంగా అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా, స్పాట్ అడ్మిషన్లు, ప్రత్యేక సీట్ల ద్వారా అవకాశాలు ఉంటాయని వారు చెబుతున్నారు. అయితే సరైన సమాచారం లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు అవసరానికి మించిన ఫీజులు చెల్లించడం.. లేదా నాణ్యతలేని కాలేజీల్లో చేరడం జరుగుతోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో కాలేజ్ మెంటర్ వంటి గైడెన్స్ ప్లాట్‌ఫారమ్‌లు విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో పాటు దేశవ్యాప్తంగా ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీల వివరాలు, ఫీజులు, బ్రాంచ్ డిమాండ్, ప్లేస్‌మెంట్ రికార్డులపై విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు కాలేజ్ మెంటర్ సంస్థ పేర్కొంటోంది. ముఖ్యంగా CSE, AI, Data Science, Cyber Security వంటి కోర్సులకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో.. ఏ కాలేజీ ఎంపిక చేసుకోవాలి అనే విషయంలో విద్యార్థులు తొందరపడి నిర్ణయం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం కాలేజీ పేరు కాకుండా ఫ్యాకల్టీ, ఇండస్ట్రీ కనెక్టివిటీ, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్‌మెంట్స్, ఫీజు భారం వంటి అంశాలను కూడా పరిశీలించాలంటున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ప్రత్యేకంగా ఫోన్ ద్వారా కూడా కాలేజ్ మెంటర్ గైడెన్స్ ఇస్తుండటం విశేషం. తెలంగాణ సమాచారం: "ర్యాంక్ కంటే సరైన మార్గదర్శకం ముఖ్యం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న కాలేజ్ మెంటర్ ప్రస్తుతం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎంసెట్ ఫలితాలతో నిరాశ చెందిన విద్యార్థులకు " ఇంకా మరిన్ని మంచి అవకాశాలు మీ ముందున్నాయి " అనే సందేశాన్ని కాలేజ్ మెంటర్ ఇస్తోంది. కాలేజీల గురించి, ఫీజులు, హాస్టల్ వివరాల గురించి తెలుసుకోవాలనుకుంటే.. వెంటనే ఈ నంబర్‌ను 7997166666 సంప్రదించాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తెల్లాపూర్ మే 22 : జీహెచ్ఎంసీ కార్మికుల వేతనాలు పెంచిన సందర్భంగా ఈరోజు తెల్లాపూర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పటాన్‌చెరు సర్కిల్ తెల్లాపూర్ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి మరియు కొల్లూరి భరత్ గారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వేతనాల పెంపుతో కార్మిక కుటుంబాలకు ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేష్ గౌడ్, వాజీద్, సుధాకర్ రెడ్డి, నవరీ శ్రీనివాస్ రెడ్డి, రోహిణి మహేష్, అరుణ రెడ్డి, శివకాంత్, ఫయాజ్, గుల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నుంచి కేంద్రమంత్రి పదవికి..

విజయవాడ, : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాతుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాల్లో తలమునకలై ఉన్నప్పటికీ తన కార్యాలయంలో ఎప్పుడూ సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. వారంలో రెండు రోజుల పాటు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి బీజేపీలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తార నుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గా నికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గానికే పరిమితమయినా ఏ మాత్రం ఇబ్బంది పడకుండా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు.టీడీపీలో ఉన్న సమయంలో రాజ్యసభ సభ్యుడిగానూ, కేంద్ర మంత్రిగానూ పనిచేసిన సుజనా చౌదరి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నా సర్దుకుపోతున్నారు. భవిష్యత్ తనకు అనుకూలంగా మారుతుందని లెక్కలు వేస్తున్నారు. ఎలాంటి వివాదాల జోలికి పోవడం లేదు. రాష్ట్రంలో జరిగే రాజకీయ పరిణామాల పట్ల కూడా ఆయన వ్యాఖ్యానించడం లేదు. ఇటు టీడీపీకి అనుకూలంగా కానీ, అటు వైసీపీకి వ్యతిరేకంగా గాని ఎలాంటి ప్రకటనలు చేయకుండా సుజనా చౌదరి కొత్త పాలిటిక్స్ ను మొదలుపెట్టారంటున్నారు. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది దక్కలేదు. కానీ



విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని మాత్రం వదలకుండా పట్టుకుని తిరుగుతున్నారురాజకీయాల్లో వేగంగా, ఆవేశంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని సుజనా చౌదరికి తెలుసు. అందుకే సమయం కోసం వెయిట్ చేస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తొలిసారి బీజేపీ గెలిచింది. టీడీపీ ఎప్పుడూ ఇక్కడ గెలవలేదు. టీడీపీ అస్సలు గెలవని చోట విజయం సాధించిన సుజనా చౌదరి ఈసారి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? లేక విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. కృష్ణా జిల్లాకు చెందిన సుజనా చౌదరికి టీడీపీలోని అన్ని నియోజకవర్గాల నేతలతో ఇప్పటికీ సత్సంబంధాలున్నాయి. పొత్తులో భాగంగా ఈసారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని తీసుకుంటే తాను కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లవచ్చని సుజనా చౌదరి ఆలోచనలో ఉన్నారట. అందుకే సమయం కోసం సుజనా వెయిట్ చేస్తున్నారంటున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

## విశాఖ తూర్పులో టీడీపీ మార్క్ మార్పు

విశాఖపట్టణం : విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 2009లో ఏర్పాటు అయిన దగ్గర నుంచి వరసబెట్టి టీడీపీ గెలుస్తూ వస్తోంది. ఇప్పటికి నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే అన్ని సార్లూ టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా వెలగపూడి రామక్రిష్ణబాబు ఉన్నారు. ఆయన ఈసారితో ఏకంగా 20 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని పాలించిన నేతగా రికార్డు క్రియేట్ చేస్తున్నారు. విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు. అయితే ఆయనకు సామాజిక సమీకరణల కారణంగా మంత్రి పదవి అయితే దక్కలేదు. మరో వైపు చూస్తే ఆయన తన వారసుడిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంచారు. ఇదిలా ఉంటే ఈ మధ్య జరిగిన జిల్లా పార్టీ ఎమ్మెల్యేల సమీక్షా సమావేశంలో అధినేత చంద్రబాబు తూర్పు నియోజకవర్గాన్ని ఉద్దేశించి కొన్ని కీలకమైన కామెంట్స్ చేశారు. అవి ఇపుడు పార్టీలోనూ రాజకీయంగానూ చర్చగా ఉన్నాయని అంటున్నారు. వెలగపూడికి ఓపిక తగ్గింది అంటూ అధినాయకత్వం కామెంట్స్ చేసింది అని ప్రచారం సాగుతోంది. దాంతో పాటుగా తూర్పులో బలంగా ఉన్న సామాజిక వర్గం యాదవులను కూడా కలుపుకుని పోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దాంతో తూర్పు మీద హైకమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టిందని అర్థం అవుతోంది అని అంటున్నారు. ఈ మధ్య టీడీపీ రాష్ట్ర జాతీయ కమిటీల నియామకంలో తూర్పు నియోజకవర్గం నుంచి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కి కీలక పదవి దక్కింది. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నేత వెలగపూడికి అయితే ఏ పదవీ ఇవ్వలేదు. ఆయన వారసుడు కుమారుడు అయిన యువ నేతకు కూడా స్థానం కల్పించలేదు. దాంతో తూర్పు లో మార్పు ఖాయమా అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. ఇక ప్రణవ్ గోపాల్ అయితే మంత్రి నారా లోకేష్ టీం లో ఉన్నారని అంటున్నారు. అందుకే ఆయనకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైన వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని కట్టబెట్టడమే కాకుండా మరోసారి కూడా పొడిగించి కొనసాగిస్తున్నారు అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు పార్టీలో కూడా కీలకం చేస్తున్నారు అంటే వచ్చే ఎన్నికల్లో తూర్పు అసెంబ్లీ నుంచి ఆయనని పోటీ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది.మరో వైపు తూర్పులో అత్యధిక శాతం బీసీలు ఉన్నారు. వారంతా తమకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతున్నారు. యాదవ సామాజిక వర్గం అయితే గాజువాకతో పాటు తూర్పు కూడా ఇవ్వాలని అపుడే సమ న్యాయం అవుతుందని వాదిస్తోంది. దాంతోనే యాదవులను కూడా కలుపుకుని పోవాలని హైకమాండ్ సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవేళ సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకుంటే యాదవుల నుంచి కూడా సమర్థులైన నాయకులు టీడీపీకి ఉన్నారని గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద చూస్తే 2029 లో సీట్లు కనుక పెరగకపోతే మాత్రం టీడీపీలో భారీ మార్పు ఉంటుందని అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి హవా సాగుతున్నప్పటికీ పార్టీదే అంతిమ నిర్ణయం కాబట్టి ఏమి జరుగుతుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

## అప్పుడు నకిలీ వ్యాపారం..

### ఇప్పుడు ప్రభుత్వంపై కుట్ర.. జోగి రమేష్ ప్లాన్



తిరుపతి, : ఏపీలో నకిలీ మద్యం తయారీకి సంబంధించిన ఛార్జ్ షీట్ దాఖలు చేసింది సిఐడి. ఏడాది కిందట చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీని మూలాలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఉన్నాయని.. అప్పట్లో నకిలీ మద్యంతో కోట్లాది రూపాయలు సంపాదించిన విషయం బయటపడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ నకిలీ మద్యం తయారీ జరిపి.. కూటమి ప్రభుత్వం పై రాజకీయ విమర్శలు వచ్చేలా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నకిలీ మద్యంతో కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. కూటమి వచ్చిన తర్వాత రాజకీయ కుట్రకు తెర లేపారు. అసలు ఈ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? ఎప్పటి నుంచి ఈ తతంగం ప్రారంభం అయింది? మొత్తం అంశాలను చార్జ్ షీట్ లో పొందుపరిచింది సిఐడి.ఈ కేసులో ప్రధాన నిందితులు అద్దేపల్లి జనార్దన్ రావు, జగన్మోహన్ రెడ్డి సోదరులు. వీరికి జోగి రమేష్ సోదరులతో మంచి సంబంధాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారుచేసి సరఫరా చేసేవారు అద్దేపల్లి సోదరులు. వారిపై ఎటువంటి కేసులు, అరెస్టులు జరగకుండా జోగి రమేష్ చూసుకునేవారు. వీరికి పరస్పర వ్యాపార ప్రయోజనాలు ఉండేవి. ప్రతి రెండు నెలలకు ఐదు లక్షల రూపాయల చొప్పున జోగి రమేష్ నుంచి వీరికి అందేది. వ్యాపారంలో వచ్చిన కోట్లాది రూపాయల లాభాలు తిరిగి జోగి రమేష్ సోదరులకు వెళ్ళేవి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో వీరి వ్యాపారం కోట్లలో జరిగింది. అద్దేపల్లి సోదరులతో పాటు జోగి రమేష్ సోదరులు బాగానే లాభపడ్డారు అనేది ఈ చార్జ్ షీట్ సారాంశం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం పాలసీని అక్రమాలమయంగా చూపించాలన్నది వీరి ప్రణాళిక. ఈ విషయంలో జోగి రమేష్ అద్దేపల్లి సోదరులను ప్రలోభ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే చాలా ప్రాంతాల్లో టెండర్లు దక్కించుకున్న వ్యాపారులకు నష్టాలు తప్పవు అన్న భయం వెంటాడింది ప్రారంభంలో. అలా తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి అనుచరులు కూడా అలానే బాధపడ్డారు. ఈ విషయం మద్యం వ్యాపారంలో ఆరితేరిన అద్దేపల్లి సోదరులకు అర్థం అయింది. అప్పుడే జోగి రమేష్ అద్దేపల్లి సోదరులను పిలిపించి తంబళ్లపల్లె ద్వారా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రణాళిక రూపొందించారు. అక్కడ నకిలీ మద్యం తయారీని ప్రోత్సహించారు. ఇందుకుగాను కొంత మొత్తాన్ని అందిస్తానని అద్దేపల్లి జనార్దన్ రావుకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. నీ చేతికి మట్టి అంటకుండా చూస్తానని చెప్పడంతో.. తంబళ్లపల్లెలో నకిలీ మద్యం తయారు చేయించి జయ చంద్రారెడ్డి అనుచరుల మద్యం దుకాణాలకు అందించేలా ప్రణాళిక రూపొందించారు. ఇలా నకిలీ మద్యం తయారుచేసిన తరువాత జోగి రమేష్ ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో అద్దేపల్లి జనార్దన్ రావు విదేశాలకు వెళ్లిపోయారు. ఏమీ తెలియనట్టుగా జోగి రమేష్ ఈ నకిలీ మద్యాన్ని పట్టించి.. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో ఆందోళనలు చేయించారు.. అయితే జోగి రమేష్ నుంచి ఆశించిన స్థాయిలో సాయం రాకపోవడంతో అద్దేపల్లి జనార్దన్ రావు పోలీసులకు చిక్కిపోయారు. జరిగిందంతా చెప్పేసారు పోలీసులకు. ఇప్పుడు చార్జ్ షీట్లో అదే విషయాన్ని చెప్పింది సిఐడి..

## జెన్ జీ కోసం పాపులేషన్ పాలసీ

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పాపులేషన్ పాలసీ ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు, విమర్శలకు కేంద్రబిందువుగా మారింది. జనాభా నియంత్రణ నుంచి జనాభా పెంపు వైపు ఆయన తీసుకున్న ఈ యూ-టర్న్ వెనుక బలమైన ఆర్థిక కారణాలు ఉన్నప్పటికీ, సామాజికంగా మాత్రం అది తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. రాజకీయంగా తక్షణ లాభం లేని, పైగా వివాదాస్పదమైన ఈ అంశాన్ని ఆయన పదే పదే ప్రస్తావిస్తూ విమర్శలకు గురవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జననాల రేటు ప్రమాదకరంగా పడిపోతోందని, ఇదే కొనసాగితే భవిష్యత్తులో పనిచేసే యువత కరువై, రాష్ట్రం వృద్ధాశ్రమంగా మారుతుందన్నది ఆయన ప్రధాన ఆందోళన. జపాన్, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాలు ఇప్పుడు ఎదుర్కొంటున్న జనాభా సంక్షోభాన్ని ఉదాహరణగా చూపుతూ ఆయన మేల్కొలుపు పలుకుతున్నారు. అయితే, ఈ పిలుపునకు రాజకీయ వర్గాల నుంచి కంటే సామాజిక వర్గాల నుంచే గట్టి సెగ తగులుతోంది.చంద్రబాబు ప్రతిపాదించిన నగదు ప్రోత్సాహకాలు 3వ బిడ్డకు రూ.30 వేలు, 4వ బిడ్డకు రూ.40 వేలు ఫెమినిస్టులు , మహిళా సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. కేవలం డబ్బు ఆశ చూపి మహిళల శరీరాలను జనాభా ఉత్పత్తి యంత్రాలు గా మార్చాలని చూడటం అప్రజాస్వామికమని వారు వాదిస్తున్నారు. పిల్లల్ని కనాలా వద్దా అన్నది దంపతుల వ్యక్తిగత నిర్ణయమని, అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరైనది కాదని మండిపడుతున్నారు. ముఖ్యంగా గర్భధారణ, ప్రసవం వల్ల మహిళల ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని ఆర్థిక ప్రోత్సాహకాలతో తూచలేమని వారు స్పష్టం చేస్తున్నారు.నేటి తరం యువ దంపతులు పిల్లల విషయంలో చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఆకాశాన్నంటుతున్న విద్యా, వైద్య ఖర్చుల దృష్ట్యా ఒకరిని పెంచడమే భారంగా భావిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.30 వేలు ఒక నెల పాలకు, డైపర్లకు కూడా సరిపోవు.. మరి ఆ బిడ్డ 20 ఏళ్లు పెరిగి పెద్దయ్యే వరకు అయ్యే లక్షల రూపాయల ఖర్చు ఎవరు భరిస్తారు అన్నది సామాన్యుల నుంచి వస్తున్న సూటి ప్రశ్న. ఈ ఆర్థిక వాస్తవాలను విస్మరించి కేవలం జనాభా సంతులనం కోసం పిల్లల్ని కనమనడం క్షేత్రస్థాయిలో ట్రోలింగ్‌కు దారితీస్తోంది.రాజకీయ నాయకులు సాధారణంగా తక్షణ ఓట్లు రాల్చే పథకాల గురించి మాట్లాడతారు. కానీ చంద్రబాబు ప్రతిపాదించిన ఈ జనాభా విధానం వల్ల ఆయనకు వచ్చే తక్షణ రాజకీయ లాభం సున్నా. పైగా, ఇది తీవ్రమైన విమర్శలకు, ట్రోలింగ్‌కు దారితీస్తోంది. అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గడం లేదు. చంద్రబాబు వాదనను బలపరిచే వారు కూడా లేకపోలేదు. యువత లేని దేశం మనుగడ సాగించలేదు అన్నది ఆర్థిక నిపుణుల మాట. ఒకప్పుడు జనాభాను భారంగా చూసిన మనం, ఇప్పుడు డెమోగ్రాఫిక్ డివిడెండ్ గురించి మాట్లాడుకుంటున్నాం. చంద్రబాబు సూచనలు ఈరోజు వినడానికి వింతగా ఉన్నా, మరో రెండు దశాబ్దాల తర్వాత అప్పుడు పుట్టిన పిల్లలు లేకపోతే రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీస్తుందన్నది ఆయన సిద్ధాంతం. అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు అనుభవిస్తున్న చేదు అనుభవాలే ఆయనకు ప్రేరణ.కేవలం పిల్లల్ని కనమని చెప్పడం కంటే, వారి పెంపకానికి అవసరమైన సామాజిక రక్షణ వ్యవస్థను ప్రభుత్వం నిర్మించాల్సిన అవసరం ఉంది. ఉచిత విద్య, మెరుగైన వైద్యం, తల్లులకు ఉద్యోగ భద్రత వంటి అంశాలపై హామీ ఇవ్వకుండా కేవలం నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం వల్ల ఫలితం ఉండదు. అలాగే, ప్రస్తుత యువతకు ఉన్న ఆర్థిక ఆందోళనలను ప్రభుత్వం గౌరవించాలి. రాజకీయంగా లాభం లేకపోయినా, వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతింటున్నా చంద్రబాబు ఈ అంశాన్ని వదలడం లేదు. ఇప్పుడు వస్తున్న ట్రోల్స్ తాత్కాలికమే కావొచ్చు, కానీ ఆయన చెప్పిన జనాభా సంక్షోభం నిజమైతే మాత్రం భవిష్యత్తులో ఆయనను గొప్ప ముందుచూపున్న నాయకుడిగా చరిత్ర గుర్తిస్తుంది.

# సమర్ధవంతంగా కొనసాగుతున్న జనగణన



రాయికోడ్:22 : భారత జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా రాయకోడ్ మండలంలో గృహాల గణన (హౌస్ లిస్టింగ్ ఏనుమేరేషన్ ) కార్యక్రమం అత్యంత వేగంగా మరియు సమర్ధవంతంగా కొనసాగుతోంది. మండలంలోని ప్రతి గ్రామంలో నియమితులైన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి కుటుంబ వివరాలు, గృహ సంబంధిత సమాచారం,ప్రాథమిక సదుపాయాల వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు భవిష్యత్ అవసరాల అంచనాకు ఎంతో ముఖ్యమైనది. ఈ సందర్భంగా రాయకోడ్ మండలంలోని షాపూర్ గ్రామాన్ని రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సూపర్వైజర్ సందర్శించి గృహాల గణన కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో ఎన్యూమరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.సతీష్ ఎంతో బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో ఇంటింటికి వెళ్లి వివరాలను నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి అభినందించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరిస్తున్నందుకు ఆయన సేవలను ప్రశంసించారు. అలాగే జనగణన కార్యక్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం సరైన మరియు పూర్తి వివరాలను అందించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. గృహాల గణన విజయవంతంగా పూర్తయ్యేలా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

# కాళేశ్వరం - పవిత్ర దక్షిణ త్రివేణి సంగమం

జయశంకర్ భూపాలపల్లి మే 22 : కాళేశ్వరం తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్ మండలంలో ఉన్న ఒక ప్రాచీన ఆధ్యాత్మిక ప్రాధాన్యమున్న గ్రామం. ఈ గ్రామం ఘనమైన అరణ్య ప్రాంతాల మధ్య, మహానది గోదావరి దాని ఉపనది ప్రాణహిత సంగమస్థలంలో విరాజిల్లుతోంది. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులకు సమీపంలో ఉండటం వలన ఈ ప్రాంతానికి ప్రత్యేక భౌగోళిక ప్రాధాన్యం ఏర్పడింది. కాళేశ్వరం హైదరాబాద్‌కు సుమారు 277 కి.మీ. దూరంలో, భూపాలపల్లి పట్టణానికి సుమారు 53 కి.మీ. దూరంలో ఉంది. ఇది కరీంనగర్--మంథని మార్గం ద్వారా వరంగల్-పరకాల మార్గం ద్వారా రహదారి సౌకర్యాలతో అనుసంధానమై ఉంది. సమీప రైల్వే స్టేషన్ మంచిర్యాల, ఇది కాజీపేట--రామగుండం రైల్వే మార్గంలో సుమారు 70 కి.మీ. దూరంలో ఉంది. కాళేశ్వరానికి హిందూ పురాణాలలో విశిష్టమైన స్థానం ఉంది. స్కంద పురాణంలోని కాళేశ్వర ఖండం ఈ పుణ్యక్షేత్ర మహిమను, పవిత్రతను విశదీకరిస్తుంది. పురాణాల ప్రకారం, త్రేతాయుగంలో శ్రీరాముడు దండకారణ్యంలో వనవాసం చేస్తున్న సమయంలో ఈ ప్రాంతం గుండా ప్రయాణించినట్లు రామాయణం పేర్కొంటుంది. ఈ ప్రాంత పరిసరాలలోని ప్రాచీన శ్రీరామాలయాలు ఆ విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయి. ఈ గ్రామం గోదావరి నది ఎడమ తీరంలో, గోదావరి--ప్రాణహిత సంగమస్థలంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయానికి పేరుగాంచింది. భక్తుల విశ్వాసం ప్రకారం, అంతర్వాహినిగా సరస్వతి నది ఇక్కడ భూగర్భంలో ప్రవహిస్తుందని చెబుతారు. అందువల్ల ఈ సంగమాన్ని దక్షిణ త్రివేణి సంగమం దక్షిణ కాశి గా గౌరవిస్తారు. స్కంద పురాణం ప్రకారం, యమధర్మరాజు (కాలుడు) దక్షిణ దిక్కుకు అధిపతిగా, అష్టదిక్పాలకులలో ఒకరిగా, ఈ పవిత్ర క్షేత్రంలో పరమశివుని ఆరాధిస్తూ ఘోర తపస్సు చేశాడు. ఆయన భక్తికి ప్రసన్నుడైన పరమశివుడు, తనతో పాటు నిత్యం ఇక్కడే నివసించే వరాన్ని యమునికి అనుగ్రహించాడు. అందుచేత ఈ దేవాలయంలో ఒకే పానవట్టంపై కాళేశ్వర ముక్తీశ్వర అనే రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడ్డాయి.

ఈ స్వామిని కాళేశ్వర ముక్తీశ్వర స్వామిగా ఆరాధిస్తారు. ఇది కాలం (మరణం) మోక్షం (విముక్తి)లకు ప్రతీకగా భావించబడుతుంది. తెలుగు రాష్ట్రాలలో యమధర్మరాజు శివలింగ రూపంలో పరమశివునితో కలిసి ఆరాధించబడుతున్న ఏకైక ఆలయం ఇదేనని విశ్వసిస్తారు. యముడు కాలుడు అనే పేరుతో ఇక్కడ లింగరూపంలో కొలువై ఉండటంతో ఈ క్షేత్రానికి కాళేశ్వరం అనే పేరు ఏర్పడింది. ఇక్కడి శివలింగాలలో ఒకదానిపై రెండు చిన్న రంధ్రాలు ఉంటాయి. వీటిని స్వామివారి నాసికా రంధ్రాలు గా భావిస్తారు. ఈ రంధ్రాలలో పోసిన పాలు లేదా నీరు గోదావరి నదిలో కలుస్తాయని స్థానిక విశ్వాసం. కాళేశ్వరం గోదావరి నదీ తీరంలోని పవిత్ర స్నాన ఘాట్లకు కూడా ప్రసిద్ధి చెందింది. వీటిని అష్ట తీర్థాలు అని పిలుస్తారు. అవి బ్రహ్మ తీర్థం, పిచ్చుక తీర్థం, జ్ఞాన తీర్థం, వాయస తీర్థం, సంగమ తీర్థం, నరసింహ తీర్థం, హనుమత్ తీర్థం, వ్యాస తీర్థం. ముఖ్యమైన పుణ్యకాలాల్లో హిందూ పండుగల సందర్భంగా వేలాది మంది భక్తులు ఇక్కడ పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. కాళేశ్వరం పరిసర ప్రాంతాలలోని దేవాలయాల నిర్మాణం మరియు పునర్నిర్మాణాలకు కాకతీయ పాలకులు చేసిన సేవలను అనేక శాసనాలు తెలియజేస్తున్నాయి. విజయనగర సామ్రాజ్యానికి చెందిన దేవరాయల 1397 శాసనం ప్రకారం, కాళేశ్వరంలో దిగ్విజయోత్సవాన్ని నిర్వహించి తులాపురుష దానం చేసినట్లు పేర్కొనబడింది. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1976లో విస్తృతంగా పునరుద్ధరించింది. ఆలయ ప్రాచీనతను, అసలు శివలింగాల పవిత్రతను కాపాడుతూ ఈ పనులు నిర్వహించబడ్డాయి. అనంతరం 1982లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య స్వాములు ఆలయాన్ని



పునఃప్రతిష్ఠ చేశారు. కాళేశ్వరం తన విశిష్ట శిల్ప సంపదకు కూడా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా విష్ణుమూర్తి దశావతార శిల్పాలలో మత్స్య మరియు కూర్మ అవతారాల శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అదనంగా అన్నపూర్ణాదేవి, శైవ ద్వారపాలకులు, మత్స్యయంత్రాన్ని లక్ష్యంగా చేసుకున్న అర్జునుడు, చతుర్ముఖ లింగం వంటి శిల్పాలు కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ఈ శిల్పాలు రాష్ట్రకూట, వేములవాడ చాళుక్య, కళ్యాణి చాళుక్య కాకతీయుల కాలాలకు చెందినవిగా భావించబడుతున్నాయి. ఎర్రరాయి, గ్రానైట్, బసాల్ట్ రాళ్లతో చెక్కబడిన ఈ శిల్పాలను ఆలయ సమీపంలోని మ్యూజియంలో భక్తులు సందర్శకుల కోసం ప్రదర్శిస్తున్నారు. గోదావరి నది దక్షిణ తీరంలో ఉన్న ధర్మపురి, కోటిలింగాల, మంథని వంటి చారిత్రక పవిత్ర ప్రాంతాలు కాళేశ్వరానికి సమీపంలో ఉన్నాయి. ముఖ్యంగా హిందూ పండుగల సమయంలో ఈ ప్రాంతాలు భక్తులను మరియు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయి. కాళేశ్వరం ఆధ్యాత్మికత, పురాణ ప్రాశస్త్యం, చరిత్ర, శిల్పకళ మరియు ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంగా నిలుస్తోంది. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి క్షేత్రం, గోదావరి తీరం మీద శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను సాంస్కృతిక వారసత్వాన్ని నేటికీ కాపాడుతూ భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తోంది.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ విజయవంతం

**రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర సంక్షేమం రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు**

**జిల్లా మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారం నా బాధ్యత..**

**జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తాం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల, మే 22: జిల్లా మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారం నా బాధ్యత అని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం శుక్రవారం జగిత్యాల పట్టణం సుమంగళి గార్డెన్స్ లో నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు నివేదికలను తయారుచేసి దశలవారీగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో 35 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని 2.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేస్తున్న తీరు అభినందనీయమన్నారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేశాయని అభినందించారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పని చేసి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలుపేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లా మంత్రిగా అన్నివేళల్లో అందుబాటులో ఉంటు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సహకారంతో తోడ్పడుతానని అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చ్ 6 నుండి జూన్ 9 వరకు నిర్వహించు కార్యక్రమాలను వివరించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ప్రారంభం నుండి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. శాఖల వారీగా సాధించిన ప్రగతిని డాక్యుమెంటరీ రూపంలో సభలో ప్రదర్శించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేశ్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల, రాయికల్ ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గీతంలో వినూత్న మార్గదర్శన కార్యక్రమం

**విద్యార్థుల సాధికారతే లక్ష్యంగా ప్రారంభించిన టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ**




పటాన్ చెరు, మే 22, :అర్థవంతమైన మార్గదర్శనం, సలహాల ద్వారా విద్యార్థులకు సాధికారత కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వినూత్న విద్యార్థి మార్గదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గీతం వృత్తిపరమైన సలహాల కేంద్రంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ దీనికోసం ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు తమ విద్య, వృత్తి, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవడంలో సహాయ పడటానికి 'టాక్ టైమ్' పేరుతో ఒక ప్రత్యేకమైన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ మాథ్యూ 2026 మే 11 నుంచి డిసెంబరు 31 మధ్య కాలంలో, ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుంచి 5.30 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు 15 నిమిషాల చొప్పున వ్యక్తిగత సంభాషణకు (నేరుగా మాట్లాడటం) ఆమె అవకాశం కల్పిస్తున్నారు. శని, ఆదివారాలు మినహా, మిగిలిన అన్ని పని దినాలలో ఈ సెషన్లు అందుబాటులో ఉంటున్నాయి. నైపుణ్యాభివృద్ధి-పరిశ్రమ సంసిద్ధత, వృత్తి మార్గదర్శనం-మార్గాలు, మార్గదర్శకత్వం-వృత్తిపరమైన అభివృద్ధి, అభిప్రాయాలు-ఆందోళనలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి విద్యార్థులకు సౌకర్యవంతమైన, బహిరంగ వేదికను అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మార్గనిర్దేశం కోరడానికి, సహాయక వాతావరణంలో నిర్మాణాత్మక సలహాలను పొందడాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని డాక్టర్ రోజీనా మాథ్యూ వివరిస్తూ, విద్యార్థులు తమ ఆలోచనలను బహిరంగంగా పంచుకోవడానికి, ముఖ్యమైన నిర్ణయాలపై స్పష్టత పొందడానికి, వ్యక్తపరచడానికి సంకోచించిన ఆలోచనలను చర్చించడానికి, వారి విద్యా, వృత్తిపరమైన ఎదుగుదలను ప్రభావితం చేసే సవాళ్లపై కొత్త దృక్కోణాలను పొందడానికి వీలుగా నిజమైన, అర్థవంతమైన సంభాషణలను సృష్టించడం ఈ టాక్ టైమ్ కార్యక్రమ ఉద్దేశ్యమని చెప్పారు. స్లాట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున, విద్యార్థులు తమ వంతుగా సమయాన్ని పొందేటప్పుడు స్పష్టమైన చర్చాంశాలతో సిద్ధంగా రావాలని, అవకాశాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, సార్థకమైన సంభాషణను చేయాలని ఆమె స్పష్టీకరించారు. విద్యార్థులతో తాను పంచుకున్న క్యూఆర్ కోడ్ లేదా వెబ్ లింక్ ద్వారా అపాయింట్ మెంట్లను రిజర్వు చేసుకోవాలని డాక్టర్ రోజీనా సూచించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బిఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి "ఇనపనూరి" డిమాండ్**



కొత్తగూడెం సింగరేణి 22 : ఎన్నికలకు ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని బీఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడకపోతే అన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. గురువారం సాయంత్రం బంగ్లాస్‌లో ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 రోజుల సమ్మె సందర్భంగా కుదిరిన ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండేళ్లు దాటినా కనీస వేతనాల జీవోలను రివైజ్ చేయలేదని, దీనివల్ల కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాల జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ ఖాతాల్లో వెంటనే డబ్బులు చెల్లించి కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, సీఎం పీఎఫ్ పాస్‌బుక్కులను అప్‌డేట్ చేసి అందించాలని కోరారు. 18 రోజుల సమ్మె ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, భాగ్యలక్ష్మి, మాధురి, మానస, శేష సాయి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా

**రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**



ములుగు, మే22 : ములుగు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ కార్యవర్గం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, మెమొంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో జర్నలిస్టులు ఐకమత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులో సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంచి శుభవార్త వెలువడనుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీలను మర్యాద పూర్వకంగా కలిసి మెమంటో అందించి, శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసు, ఉపాధ్యక్షులు బిక్కనూరి సుమన్, చింతల దేవేందర్, ఆలుగొండ రమేష్, ఎనగందుల శంకర్, సునర్కాని శ్యామ్, సునార్కని మల్లేష్. హబీబ్ ఖాన్ కొత్తగట్టు నరసింహచారి, జంపాల శ్యామ్, నాయకపు రాజు సుంకరి సంపత్ రావు, గాదె సుమన్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



జగిత్యాల:మే 22 : ఫొటోలో కనిపిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి శుక్ర వారం ఉదయం 06:00 గం.లకు జగిత్యాల పట్టణ శివారు నిజామా బాద్ రోడ్ లోని స్వప్న బార్, రెస్టారెంట్ సమీ పంలో మృతదేహం లభ్యమైనదని టౌన్ సిఐ కరుణాకర్ విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం గుర్తు తెలియని డెడ్ బాడీగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు వెల్లడించారు. వ్యక్తి వివరాలు తెలిసిన 8712656815 స్టేషన్ హౌస్ ఆఫీసర్ జగిత్యాల పిఎస్ కు సమాచారం అందించాలని సిఐ కరుణాకర్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో తుది దశకు మరో స్టీల్ బ్రిడ్జి



హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో మరో స్టీల్ బ్రిడ్జి త్వరలోనే అందుబాటులోకి రానుంది. దశాబ్దాల క్రితం ప్రతిపాదించినా.. వాయిదా పడుతూ వస్తున్న ఈ బ్రిడ్జి.. నిర్మాణం పూర్తి చేసుకోగా.. వచ్చే నెల 2వ తేదీన ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. నల్గొండ క్రాస్ రోడ్డు నుంచి.. ఓవైసీ హాస్పిటల్ వరకు నిర్మించిన ఈ స్టీల్ బ్రిడ్జితో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పడనుందని అధికారులు పేర్కొంటున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కైవేలు.. అంతే వేగంగా నిర్మాణం అవుతున్నాయి. విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌లో ఉన్న కోట్ల మంది ప్రజల రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసేందుకు ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు.. మౌలిక వసతులు కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా ఎన్నో ఫ్లైఓవర్లు నగరంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే ఎన్నో ఏళ్ల క్రితం ప్రతిపాదించిన స్టీల్ బ్రిడ్జి.. ఎట్టకేలకు నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటోంది. త్వరలోనే ఆ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చి.. నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు. నిత్యం వాహనాల రద్దీతో.. తీవ్ర ట్రాఫిక్ జాం అయ్యే మలక్‌పేట వద్ద నల్గొండ క్రాస్ రోడ్డు నుంచి కంచన్ బాగ్ వద్ద ఉన్న ఓవైసీ హాస్పిటల్ వరకు నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ స్టీల్ బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు రెడీ అవుతున్నాయి. మొత్తం 3.32 కిలోమీటర్ల పొడవు, ఆరు లేన్లుగా నిర్మించిన ఈ స్టీల్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి సుమారు రూ.630 కోట్ల వ్యయం అయినట్లు తెలుస్తోంది. అయితే ఈ స్టీల్ బ్రిడ్జి.. క్షేత్ర స్థాయిలో ఎన్నో అడ్డంకులను దాటుకుని.. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేసుకోగా.. త్వరలోనే ప్రారంభానికి సిద్ధం అవుతోంది. అయితే మరీముఖ్యంగా ఐఎస్ సదన్ వద్ద ఉన్న ఒక దేవాలయం.. మరో ప్రార్థన మందిరాలపై ప్రభావం పడేలా ఈ స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారని.. స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతోపాటు చాలాసార్లు ఆందోళనలు కూడా చేశారు. వీటికి తోడు భూ సేకరణ కూడా ఎన్నో అవాంతరాల మధ్య పూర్తి అయింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. అధికారులు వ్యూహాత్మకంగా వాటిని అధిగమిస్తూ వచ్చి.. ఈ స్టీల్ వంతెన పనులను తుది దశకు తీసుకువచ్చారు. ఇటీవలె కొన్ని రోజుల క్రితం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్‌వీ కర్ణన్.. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా నిర్ణయించుకున్న గడువులోగా ఈ స్టీల్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగి.. పనుల్లో వేగం పెంచారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వచ్చే నెల 2వ తేదీన ఈ స్టీల్ వంతెనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి.. నగరవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఓవైసీ హాస్పిటల్ వరకు సుమారు 210 మీటర్ల పొడవున అప్ ర్యాంప్‌ను నిర్మించగా.. అక్బర్ బాగ్ వద్ద డౌన్ ర్యాంప్‌ను కూడా నిర్మించారు. ఈ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే నల్గొండ క్రాస్ రోడ్డు నుంచి కంచన్ బాగ్ ఓవైసీ హాస్పిటల్ వరకు వేగంగా రాకపోకలు సాగనున్నాయి. ప్రస్తుతం చాంద్రాయణగుట్ట, సైదాబాద్, కంచన్ బాగ్ మార్గంలో కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణంతో ట్రాఫిక్ భారీగా తగ్గింది. దీనికితోడు ఈ కొత్త ఫ్లైఓవర్ కూడా అందుబాటులోకి వస్తే.. ఆ మార్గంలో వాహనాలు వేగంగా ముందుకు సాగి.. వాహనదారులకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. ఈ స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. ఓల్డ్ సిటీ, న్యూ సిటీల మధ్యనే కాకుండా.. న్యూ సిటీ నుంచి నగర శివారు ప్రాంతాలకు కూడా రాకపోకలు మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉగ్ర నరసింహుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ మే 22,: ఒకపక్క భగ భగ మండుతున్న ఎండలు మరి ఒకపక్క చల్లని నరసింహుని చూడాలని తపన ఆరాటం ఈ రెండు సవాలను ఎదుర్కొంటూ భక్తులు ఎండలనీ సైతంలెక్కచేయకుండా నరసింహుని సన్నిధికి తరలివస్తున్నారు ప్రతి శుక్రవారం లాగానే భక్తులు స్వామిని దర్శించుకుని తమ కోరికలను మొక్కుబడును చెల్లించుకుంటున్నారు ఈ కార్యక్రమానికి అన్నదానం దాత. తాటి త్రినేష్ రెడ్డి కావ్య దంపతులు. హుజూర్ నగర్ వాస్తవ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో కష్టాలతో బాధలతో ఇబ్బందుల తో భక్తులు ఇంటి నుండి బయలుదేరి స్వామి వారి సన్నిధికి వచ్చాక వాటినన్నిటిని మర్చిపోయి ఎంతో సంతోషం ఇక్కడ కలుగుతుందని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భక్తులు ఎండల్ని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని స్వామివారి సన్నిధికి రావాలని స్వామివారి కృప కు పాత్రులు కావాలని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారా లు అందించాలని వారు తెలియజే శారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన..

# గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్, మే:22: శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచే సిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికా రికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

**వివో ఏల గౌరవ వేతనంఉద్యోగ భద్రతపని బారం తగ్గించాలి**

**ఐదవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె**



భువనగిరి మే: 22: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో శుక్రవారంరోజు ఐకెపి వివోఏ రిజిస్ట్రేషన్ నెంబర్ 363/2025 , రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తమ హక్కులు సమస్యల పరిష్కారం సాధనకై సంఘటితమై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పోరాటానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో 8 మండలాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం శాంతియుత సమ్మె నిరసన కార్యక్రమం 5వ రోజుకు చేరు కోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జెఏసి ఉపాధ్యక్షులు ఎం. చంద్రశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షులు జీ యాదగిరి జిల్లా అధ్యక్షురా లు మోలుగురి శిరీష, బీసు భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు రజిత రాణి, జిల్లా కార్యదర్శి బండ రామ నర్సయ్య కోశాధికారి వీరమల్ల సునీత పాల్గొని మాట్లాడుతూ వివోఏల సమస్యలను పరిష్కరిస్తామ ంటూ వివోఏల కుటుంబ సభ్యుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం వివోఏల సమస్యలను పట్టించుకోకకాలయాపన చేయడంసరి కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క సమస్యలు వివోఏ లకు కనీస గౌరవ వేతనం 20000 ఇవ్వాలి ఎస్.ఈ.ఆర్.పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి అర్హులైన వివోఏలకు సిసి ప్రమోష న్లు ఇవ్వాలి, వివోఏ లకు సాధారణ బీమా సౌకర్యం కింద 20 లక్షల భీమా రక్షణ కల్పించాలి , ట్యాబ్ సౌకర్యం కల్పించాలి జీవో 58 సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా సమస్యలను అమలు చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఈ శాంతియుత నిరసన సమ్మెను మరింత ఉధృతం చేసి డి ఆర్ డి ఓ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల అధ్యక్షులు కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసేందుకే ప్రగతి ప్రణాళిక

**అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి**

**మెరుగైన సేవల కోసం ప్రతి శాఖ సమర్థవంతంగా పనిచేయాలి**

**గ్రామస్థాయి సమస్యల పరిష్కారమే 99 రోజుల కార్యాచరణ లక్ష్యం**

**జూన్ 12న ముగింపు ఉత్సవాలను పండుగలా నిర్వహించాల**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, మే 22 (: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. దీనివల్ల వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. తొలుత వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సిపిఐ పక్ష కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





పటాన్ చెరు, మే 22, (తెలంగాణ వాణి రిపోర్టర్): ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామిక వాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సాంకేతికత శక్తివంతమైన సాధనం

మెదక్ / టేక్మాల్ మే 22 : గిరిజన సమాజాల అభ్యున్నతికి ఆధునిక సాంకేతికతను జోడించడమే జన జాతీయ గరీమా ఉత్సవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని హెచ్ డబ్ల్యు ఓ ఎస్ అధికారి యాదయ్య అన్నారు. జన జాతీయ గరీమ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ హెల్పర్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం టేక్మాల్ మండల పరిధిలోని మల్కాపూర్. సర్మన్ కుంట తండా. షాబాద్ తాండ.ల లో పర్యటించి ప్రభుత్వ పథకాలు ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపు ల ద్వారా ఆధార్ కార్డు. ఆయుష్మాన్ భారత్ కార్డు. పిఎం కిసాన్ సమ్మన్ నీది. కిసాన్ క్రెడిట్ కార్డు. పీఎం జన్ దన్ యోజన. అటవీ హక్కుల పట్టాలు. రేషన్ కార్డులు. కుల ధ్రువీకరణ పత్రాల వంటి సేవలతోపాటు ఉచిత ఆరోగ్య సేవలు అర్హులైన ప్రతి గిరిజన లబ్ధిదారునికి అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజన ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా. సామాజికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటకృష్ణ. దేవాసోత్ త్రేణుక. లూనావత్ ప్రభు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్. తాండల ప్రజలు పాల్గొన్నారు.



# కొమురవెల్లిలో ఘనంగా లింగంపల్లి శ్రీనివాస్ కుమార్తె శ్రీవల్లి సారీ ఫంక్షన్



కొమురవెల్లి మే.22: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మరియు గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్-- శోభారాణి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మరియు మాజీ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మకర్త కుమార్తె శ్రీవల్లి పుష్పాలంకరణ కార్యక్రమం కొమురవెల్లి లోని పద్మశ్రీ గార్డెన్స్ లో లో జరిగింది. కార్యక్రమానికి కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ హాజరై పిల్లల జీవితాల్లో కొన్ని మర్చిపోలేని రోజులు ఉంటాయని అలాంటి వాటిని తల్లిదండ్రులు వేడుకగా చేసుకోవడం అభినందించాల్సిన అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా బంధుమిత్రులతో ఐక్యత నెలకొంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీవల్లిని ఆశీర్వదించారు.




## ఆర్గానిక్ పద్ధతిలో అవకాడోలు పండిస్తున్న సునీల్ శెట్టి!



బాలీవుడ్ సీనియర్ నటుడు సునీల్ శెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సేంద్రీయ బాట పట్టారు. తన ఫామ్‌హౌస్‌లో సేంద్రీయ వ్యవసాయం చేస్తూ ప్రకృతితో మమేకమవుతున్నారు. గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫామ్‌లోని అవకాడో చెట్ల వీడియోను పంచుకున్నారు. "చెట్లపై పెరిగేదే అసలైన సంపద. ఇంట్లో పండించిన అవకాడోలు. గ్రీన్ థెరపీ. స్వచ్ఛమైన ఆనందం" అని ఆ వీడియోకు క్యాప్షన్ జోడించారు.గత కొంతకాలంగా తన ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలితో సునీల్ శెట్టి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల మనవరాలు ఎవారా పుట్టిన తర్వాత ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. సునీల్ కుమార్తె అతియా శెట్టి, భారత టెస్ట్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ దంపతులకు ఎవారా మొదటి సంతానం. ఇదిలా ఉండగా, ఇటీవల మాతృదినోత్సవం సందర్భంగా సునీల్ శెట్టి కుమారుడు, నటుడు అహాన్ శెట్టి తన తల్లి మానా శెట్టి గురించి రాసిన ఓ ఎమోషనల్ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంది. "నాకు అత్యంత బలం, సురక్షితమైన ప్రదేశం నువ్వే. నా నుంచి ఏమీ ఆశించకుండా నన్ను ప్రేమించే ఏకైక వ్యక్తివి అమ్మ. హ్యాపీ మదర్స్ డే" అంటూ అహాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. ఎంత పెద్దవాడినైనా తనకు ఎప్పుడూ తల్లి అవసరం ఉంటుందని అహాన్ భావోద్వేగంగా పేర్కొన్నాడు. ఈ పోస్ట్‌కు సునీల్ శెట్టి రెడ్ హార్ట్, దిష్టి చుక్క ఎమోజీలతో స్పందించగా, ఆయన కుమార్తె అతియా శెట్టి కూడా రెడ్ హార్ట్ ఎమోజీని కామెంట్ సెక్షన్‌లో పోస్ట్ చేసింది.

## దృశ్యం 3 తెలుగు హక్కులపై కోర్టుకెక్కిన శ్రీప్రియ!




'దృశ్యం' సినిమాలో కథానాయకుడు మోహన్ లాల్ కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చాయో... నిజజీవితంలో ఆయన సినిమా మేకర్స్ కూ అనే కష్టాలు ఎదురవుతున్నాయి. 'దృశ్యం' సక్సెస్ అయిన తర్వాత దానికి సీక్వెల్ తీసినప్పుడూ రకరకాల ఇబ్బందులను మేకర్స్ ఫేస్ చేశారు. అలానే ఇప్పుడు 'దృశ్యం 3' తెరకెక్కించినప్పుడూ హర్డిల్స్ వారికి తప్పడం లేదు. గురువారం ఈ సినిమాను మలయాళంతో పాటు తెలుగులోనూ డబ్బింగ్ చేసి మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే... ఈ విడుదలకు ముందు కొన్ని నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. దృశ్యం, దృశ్యం 2 చిత్రాలను తెలుగులో రాజ్ కుమార్ థియేటర్స్ ప్రై.లి. సంస్థ విడుదల చేసింది. ఈ సినిమా మొదటి భాగాన్ని తెలుగులో నటి శ్రీపియ తన దర్శకత్వంలో రీమేక్ చేసింది. అయితే రెండో భాగానికి వచ్చే సరికీ మాతృకను డైరెక్ట్ చేసిన జీతూ జోసెఫ్ తెలుగు రీమేక్ నూ డైరెక్ట్ చేశాడు. అప్పుడు ఈ రెండు సంస్థలకు పెద్ద ఇబ్బందులు ఎదురు కాలేదు. కానీ ఇప్పుడు వెంకటేశ్ (ఎవఅన్ఫ్‌వంప్త్ర) డేట్స్ ఖాళీ లేని కారణంగా 'దృశ్యం 3' సినిమాను ఆయన ఇప్పట్లో చేయలేని పరిస్థితి వచ్చింది. దాంతో మేకర్స్ మలయాళ చిత్రం 'దృశ్యం 3'నే తెలుగులో డబ్ చేయాలని అనుకు న్నారు. ఈ మూవీ ఫ్రాంచైజ్ హక్కుల విషయంలో సినిమా విడుదలకు ఒక రోజు ముందు రాజ్ కుమార్ థియేటర్స్ ప్రై.లి. మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. 'దృశ్యం 3' చిత్రానికి సంబంధించిన ప్రత్యేక తెలుగు హక్కుల సంపూర్ణ యజమానిగా ఉన్న రాజ్‌కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీప్రియా సేతుపతి, రాజ్‌కుమార్ సేతుపతి ఆధ్వర్యంలో, తమ మేధో సంపత్తి హక్కులను రక్షించుకునేం దుకు న్యాయపరమైన చర్యలు ప్రారంభించింది. మోహన్‌లాల్, మీనా తదితరులు నటిస్తున్న, జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మలయాళచిత్రం 'దృశ్యం 3' తెలుగు రీమేక్ హక్కులపై తమకే ప్రత్యేక యాజమాన్యం ఉందని పేర్కొంటూ మద్రాస్ హైకోర్టులో కేసు వేసింది. ఈ కేసులో ఆశీర్వాద్ సినిమాస్‌కు చెందిన ఎం.జే. ఆంటోనీ, దర్శకుడు జీతూ జోసెఫ్, పానోరమా స్టూడియోస్, పెన్ స్టూడియోస్‌తో పాటు వారి ప్రతినిధులు, ఉద్యోగులు, హక్కుదారులు, లైసెన్సుదారులు ఎవరైనా ప్రపంచవ్యాప్తంగా 'దృశ్యం 3'ను తెలుగులో రీమేక్ చేయడం, నిర్మించడం లేదా వాణిజ్యపరంగా వినియోగించడం ద్వారా రాజ్‌కుమార్ థియేటర్స్‌కు ఉన్న ప్రత్యేక కాపీరైట్ హక్కులను ఉల్లంఘించకుం డా శాశ్వత నిషేధాజ్ఞ జారీ చేయాలని కోరింది. వాదిపక్షం తరఫున సీనియర్ న్యాయవాది కె. రవి వాదనలు వినిపించారు. వాదనలు విన్న మద్రాస్ హైకోర్టు ప్రతివాదులందరికీ అధికారిక నోటీసులు జారీ చేసి, మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజ్‌కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకారం, ఈ కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, 'దృశ్యం 3' తెలుగు రీమేక్ లేదాతెలుగు వినియోగ హక్కులకు సంబంధించి ఎవరైనా వ్యక్తి, సంస్థ, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, ఓటీటీ ప్లాట్‌ఫామ్, ఫైనాన్షియర్ లేదామూడో పక్షం ఏదైనా ఒప్పందం,లైసెన్సింగ్ లేదా వాణిజ్య అవగా హనకు వస్తే, అది పూర్తిగా వారి స్వంత బాధ్యతపై జరుగుతుందని, ఈ కేసు తుది తీర్పుకు లోబడి ఉంటుందని పేర్కొంది. కోర్టు పేర్కొన్న అంశాలకు కట్టుబడే ఇప్పుడీ సినిమాను గురువారం తెలుగులోనూ విడుదల చేశారు. రాబోయే రోజుల్లో కోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూడాలి. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కారణంగా తెలుగు వర్షన్ విడుదల అవుతుందో లేదో అనే సందేహాలకు తెరదించుతూ, గురువారం దీనిని థియేటర్లలో ప్రదర్శించడంతో మోహన్ లాల్ అభిమానులు, 'దృశ్యం' అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది.రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.


## మూడు సినిమాల నుంచి ఒక్కసారిగా తప్పించారు..



టెలివిజన్ యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ నటిగా కొనసాగుతున్నారు. యాంకర్‌గా వచ్చిన గుర్తింపును నటిగా విజయవంతంగా మలుచుకున్న అనసూయ, ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న ఒక బాధాకర సంఘటనను తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కెరీర్ ప్రారంభంలో క్షణం, సోగ్గాడే చిన్ని నాయన వంటి చిత్రాల్లో అవకాశాలు రావడంతో నటిగా మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. అయితే ఆమె కెరీర్‌లో నిజమైన మలుపు మాత్రం రంగస్థలం సినిమా ద్వారా వచ్చిందని చెప్పాలి. ఈ చిత్రంలో ఆమె పోషించిన 'రంగమ్మత్త' పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సినిమా ఘన విజయం సాధించడంతో అనసూయకు నటిగా డిమాండ్ మరింత పెరిగింది. అయితే విజయాలతో పాటు వివాదాలు, సోషల్ మీడియా ట్రోలింగ్ కూడా తన జీవితంలో భాగమయ్యాయని అనసూయ తెలిపారు. తనపై జరిగే విమర్శలకు, ట్రోల్స్‌కు అవసరమైనప్పుడు గట్టిగానే సమాధానం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కెరీర్‌లో జరిగిన ఒక బాధాకరమైన సంఘటనను గుర్తు చేసుకున్నారు. "ఒక సమయంలో మూడు క్రేజీ సినిమాల కోసం నన్ను ముందుగా ఎంపిక చేశారు. కానీ తర్వాత ఎలాంటి కారణం చెప్పకుండా ఆ ప్రాజెక్టుల నుంచి నన్ను తొలగించారు. ఎందుకు తీసేశారు? ఏం జరిగింది? అన్న విషయంపై కనీస వివరణ కూడా ఇవ్వలేదు" అని అన్నారు. ఆ సంఘటన తనను తీవ్రంగా బాధించిందని అనసూయ వెల్లడించారు. "ఆ రోజు రాత్రి చాలా బాధేసింది. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో భర్త దగ్గర కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చేశాను. ఆ బాధను జీర్ణించుకోలేకపోయాను" అని చెప్పారు. అలాగే తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలపై కూడా సోషల్ మీడియాలో అనవసర చర్చలు జరిగాయని ఆమె తెలిపారు. నేను అప్పుడప్పుడు డ్రింక్ చేస్తాను. కానీ పరిమితంగానే తీసుకుంటాను. ఆ విషయాన్ని కూడా కొందరు వివాదంగా మార్చి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు అని పేర్కొన్నారు. అయితే ట్రోలింగ్ గురించి పెద్దగా పట్టించుకోనని, కాలక్రమంలో అలాంటి విషయాలను ఎదుర్కోవడం నేర్చుకున్నానని అనసూయ స్పష్టం చేశారు. "ఎవరు ఏమనుకున్నా, ఎన్ని ట్రోల్స్ చేసినా చివరికి నేను నా పనిని చేసుకుంటూ ముందుకు వెళు తున్నాను" అని ధైర్యంగా చెప్పారు.

## 'పెద్ది' ఐటెం సాంగ్ వెనుక 50 రోజుల కష్టం ఉంది






గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సన కలయికలో రాబోతున్న 'పెద్ది' చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. జూన్ 4న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న తరుణంలో, చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా విడుదలైన ఈ సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లల్లో' ప్రోమో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. 'చీర.. చొక్కా.. చిక్కెడిపోవాలంటూ..' సాగే ఈ మాస్ లిరిక్స్ ముఖ్యంగా యువతను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.అయితే ఈ పాట వెనుక ఉన్న ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా మీడియాతో పంచుకున్నాడు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో తాను ఇప్పటివరకు సుమారు 30 పాటలు రాశానని, అయితే ఈ ఐటెం సాంగ్ కోసం చేసిన ప్రయోగం పూర్తిగా భిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా వచ్చే ఐటెం సాంగ్స్ తరహాలో కాకుండా, రెహమాన్ అద్భుతమైన కొత్త బాణీని అందించారని, ఆ ట్యూన్ వినడానికే తమకు ఐదు రోజులు పట్టిందని గుర్తుచేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకునే శైలిలో సాగే ఈ వినూత్నమైన పాటను పూర్తి చేయడానికి తనకు ఏకంగా 50 రోజుల సమయం పట్టిందని అనంత శ్రీరామ్ వివరించారు. ఇదే సినిమాలో ఇప్పటికే ఆకట్టుకున్న 'రైరా రారా' పాట గురించి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి గారి నుంచి వచ్చిన ప్రశంసను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ పాట విన్న వెంటనే చిరంజీవి గారు స్వయంగా ఫోన్ చేసి, తన జీవిత తత్వాన్ని, ఆలోచనలను ఇప్పటి కాలానికి తగ్గట్టుగా అద్భుతంగా ఆవిష్కరించావంటూ కొనియాడారని, అది తన కెరీర్‌లోనే మర్చిపోలేని గొప్ప గౌరవమని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ స్పెషల్ ఐటెం సాంగ్‌ను మే 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇందుకోసం భోపాల్‌లో ఒక భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేశారు. ఈ వేడుకలో మ్యూజిక్ లెజెండ్ ఏఆర్ రెహమాన్ స్వయంగా లైవ్ కాన్సర్ట్ నిర్వహించి, వేదికపైనే ఈ పాటను ప్రదర్శించనుండడం విశేషం.




Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460